సీజనల్ వ్యాధులు, డయేరియా నియంత్రణపై ..

ప్రత్యేక దృష్టి సారించాలి

జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : వైఎస్ఆర్ జిల్లాకు డయేరియా రహిత, ఆరోగ్యసహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలులో కడప నగర కమీషనర్ జి.ఎస్.ఎస్. ప్రవీణ్ చంద్, డిఆర్వో గంగాధర్ గౌడ్ లతో కలిసి.. డయేరియా, సీజనల్ వ్యాధుల నియంత్రణ, ప్రజారోగ్య భద్రతపై.. జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షిం చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. తాజాగా ఖాజీపేట మండలం మిడుతూరులో.. 19 ఏళ్ల యువ కుడు అనారోగ్యంతో మృతి చెందిన సంఘటన జిల్లా అధికార యంత్రాంగాన్ని దిగ్భ్రాంతికి గురిచేసిందని, ఇలాంటి సంఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా వైద్యాధి కారులు, పబ్లిక్ హెల్త్, పంచాయతీ, మున్సిపల్ అధికారులు, గ్రామీణ నీటి సరఫరా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. గ్రామ, పట్టణ స్థాయిలో వైద్యారోగ్య, ప్రజారోగ్య, పంచాయతీ, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, ఇంజనీరింగ్ సిబ్బంది బాధ్యతగా, విధిగా పనిచేస్తేనే.. ప్రజరోగ్య భద్రత సాధ్యం అవుతుందన్నారు. సంబందిత అధికారులు తప్పకుండా ప్రతిరోజు విధులకు హాజరవుతూ.. క్రింది స్థాయి సిబ్బందిని కూడా -5లో

జూలై 29,30,31 జరగబోవు రాష్ట్ర స్థాయి రైతు సమ్మేళనాన్ని జయప్రదం చేయండి -5లో

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

శుక్రవారం 12, జులై 2024 | 8 పేజీలు

నిషేధం నీరుగారేలా!

చేపల వాహనాలకు అనుమతి

విశాలాంధ్ర బ్యూరో-కడప : నిషేధం అమలులో మీన, మేసాలు లెక్కిస్తున్న కొందరు మత్స్యశాఖ అధికారులు అంత టితో ఆగడం లేదు. నిషేధాన్ని నీరుగారిచ్చేందుకు కారణం అవుతున్నారనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి .పిల్లలు, గుడ్డు దశలో ఉన్నప్పుడు చేపల వేటాడితే మత్స్య సంపదకే ప్రమాదం ఏర్పడుతుందని జూలై ఆగస్టు మాసాల్లో చేపలు వేట ప్రభుత్వం నిషేధిం చింది. జిల్లాలో ప్రధానంగా సోమశిల బ్యాక్ వాటర్ ,బ్రహ్మం సాగర్, గండికోట ప్రాజెక్టులో ఈ నిషేధాన్ని అమలు చేయాల్సి ఉన్నా అమలు కావడం లేదు. చేపల మాఫియా సోమశిల బ్యాక్ వాటర్ పొడవునా తిష్టవేసి అక్రమ చేపల వేట సాగిస్తుందని నిజమైన మత్స్యకారులు వాపోతున్నారు. బ్రహ్మంసాగర్ గండికోట ప్రాజెక్టుల్లో కూడా రవేట సాగుతున్నట్లు సమాచారం.

నిషేధం లోనూ పర్మిట్లు: చేపల వేట నిషేధ సమయంలో ఆయా ప్రాజెక్టుల ప్రాంతానికి వెళ్ళ కూడదు .ఆ దారుల్లో కూడా తిరగకూడదు వాటిని అరికట్టాల్సిన బాధ్యత మత్స్య శాఖ అధికారులపై ఉంది. అయితే ఆ వాహనాలు ఏదో ఒక సమయంలో తిరుగుతూనే ఉన్నాయఅనే ఆరోపణలున్నాయి . ఇదిలా ఉంటే జిల్లాలో కొత్తగా సుమారు పది వాహనాలకు తిరిగేందుకు అనుమతి ఇచ్చినట్లు సమాచారం. ఇప్పటికే అనుమతులు ఉన్న వాహనాలు అయినా సరే నిషేధంలో అమలులో ఉండగా తిరిగి కూడదు. జిల్లాలోని సోమశిల ,గండికోట, బ్రహ్మం సాగర్ ప్రాజెక్టు లు ఉన్న మండలాల్లో కాకుండా మిగతా చోట్ల తిరుక్కోవచ్చని వాహనాలకు పరిమితి ఇవ్వడం పట్ల మత్స్య కారులే ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఈ పర్మిట్ల మాటును అక్రమ చేపల వేట కొనసాగేందుకు అవకాశాలు ఉన్నాయన్న విమర్శలు వస్తున్నాయి . ఇదిలా ఉంటే సోమశిల, గండికోట బ్రహ్మం సార్ కాకుండా మిగతా ప్రాంతంలో ఇంత పెద్ద ఎత్తున చేపలు దొరికే అవకాశం లేదు. మరి ఈ వాహనాల్లో ఎక్కడి నుండి చేపలు తెచ్చి ఎక్కడికి రవాణా చేస్తారో మరి మత్స్య శాఖ అధికారులకే తెలియాలి.

మరి ఇలాంటి పరిస్థితుల్లో చేపల వాహనాలకు ఇలాంటి అనుమతులు ఇవ్వడానికి మత్స్య శాఖలో ఏమైనా ప్రత్యేక అధికారాలున్నాయా. అలాంటివేమీ లేక పోతే మరి ఎందుకు ఇలాంటి అనుమతులు ఇచ్చారు -4లో



ప్రభుత్వ భూమి ఆక్రమిస్తే చర్యలు :తహసిల్దార్

విశాలాంధ్ర -రామాపురం: మండలంలోని 13 గ్రామ పంచాయతీల పరిధిలో ఉన్న ప్రభుత్వ భూములను ఎవరైనా ఆక్రమిస్తే చట్టపరమైనచర్యలు తప్పవని తాసిల్దార్ శ్రీనివాసులు అన్నారు. స్థానిక తాసిల్దార్ కార్యాల యంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వాగులు. వంకలు. గుట్టలు. చెరువులు. కుంటలు. ఎవరైనా ఆక్రమిస్తే వారిపై చర్యలు తీసుకుంటామని తాసిల్దార్ శ్రీనివాసులు అన్నారు. గ్రామాలలో భూ అక్రమ జరగకుండా చర్యలు తీసుకోవాలని వీఆర్వోలకు తెలిపినట్లు ఆయన అన్నారు. గ్రామాలలో నుంచి గ్రామ సచివాలయాలకు వచ్చే రైతులు. ప్రజలు వారు తెచ్చిన సమస్యలను పరిష్కరించాలని ఆయన అన్నారు. ఇప్పటికే పలు గ్రామాలనుంచి భూ ఆక్రమణ చేస్తున్నట్లు ప్రజల నుంచి ఫిర్యాదులు తమ దృష్టికి వచ్చిందని వెంటనే ఆయా గ్రామాల వీఆర్వోల లు అక్రమాలు జరగకుండా చూడాలని వారి సూచించి నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా మట్టి. ఇసుక. అధికారుల అనుమతి లేనిదే తరలిస్తే వారిపై పదివేల రూపాయలు జరిమానా విధిస్తామని తెలిపారు. అవసరం ఉన్న లబ్ధిదారులు తమ రేషన్ కార్డు ఆధార్ కార్డు తీసుకొని ముందుగా సంబంధిత అధికారుల దృష్టికి వెళ్లాలన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అనుసరించి అనుమతులు అధికారుల నుంచి తీసుకోవాలని అనుమతులు తీసుకొని ఇసుక మట్టి తరలిస్తే వారిపై చర్యలు తప్పవని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ సిద్దేశ్వర రావు. పాల్గొన్నారు.

అంగన్వాడీ, గ్రామ సచివాలయం తనిఖీ

విశాలాంధ్ర - వీరబల్లి : వీరబల్లి మండలం లో సోమవరం గ్రామ పంచాయతీ లో అంగన్వాడీ సెంటర్ లు మరియు గ్రామసచివాలయం నుఎంపీడీఓ కె. రామచంద్రా రెడ్డి తనిఖీ చేయడమైనది. మరియు వంగిమళ్ళ గ్రామపంచాయతీ లోని అంగన్వాడీ సెంటర్ లు తనిఖీ చేయడమైనది. ఈ తనిఖీ లో 6 నెలలు నుండి 3 సంవత్సరాలు వయసు పిల్లలు కు మరియు 3సంవత్సరాలు పై వారి పిల్లలు కు మరియు బాలింతలు, గర్భవతు లు కు నెలకు 25 గుడ్లు, మరియు బాలామృతం ను, పాలు, కంది బెడలు, నూనె, అటుకులు, రాగిపిండి, చీక్కి లు, తనిఖీ చేయడమైనది. అలాగే పిల్లలు వండే భోజనం కూడా తనిఖీ చేయడమైనది. మరియు గ్రామ సచివాలయం తనిఖీ లో సిబ్బంది అటెండన్స్ మరియు మూమెంట్ రిజిస్టర్ తనిఖీ చేయడమైనది. ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శులు మరియు అంగన్వాడీ టీచర్ లు పాల్గొనడమైంది.

రూ.1.25కోట్ల అభివృద్ధి పనులకు గ్రీన్‌సిగ్నల్

- ఎమ్మెల్యే 'ఆది' చొరవతో నిధులు మంజూరు

-మరో రూ. 50లక్షలకు ప్రయత్నం

విశాలాంధ్ర- యర్రగుంట్ల : ఎర్రగుంట్ల పట్టణంలో పలు అభివృద్ధి పనులకు సంబందించి రూ. 1.25కోట్లు మంజూరుకు గ్రీన్‌సిగ్నల్ లభించింది. ఇటీవల జరిగిన పురపాలిక కౌన్సిల్ సమావేశంలో రూ. 1.75కోట్లకు ప్రతిపాదనలు పంపిన విషయం విదితమే. ఇందులో తొలివిడతగా రూ. 1.25కోట్లు మంజూరు చేస్తూ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేయనున్నట్లు సమాచారం. ఎర్రగుంట్ల, జమ్మలమడుగు పురపాలిక సమావేశాల్లో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి చొరవతో జమ్మలమడుగు పురపాలికకు రూ. 75లక్షలు, ఎర్రగుంట్ల పురపాలికకు రూ. 1.25కోట్లు ప్రత్యేక నిధుల కేటాయింపులు జరిగినట్లు సమాచారం. అయితే ఎర్రగుంట్ల లో ప్రతిపాదిత పనులకు సంబంధించి మరో రూ. 50 లక్షలు కూడా మంజూరు చేయాలని ఎమ్మెల్యే ఉన్నతాధికారులను కోరినట్లు తెలిసింది. ఈ నిధులు కడప అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ విభాగానికి చెందినవి కావడం గమనార్హం. ఈ నిధులతో ఎర్రగుంట్ల పట్టణంలో ఓ మేరకు అభివృద్ధి పనులు సాధ్యమవుతాయని చెప్పవచ్చు.

శ్యామ్‌ప్రసాద్‌ముఖర్జీకి ఘన నివాళులు

విశాలాంధ్ర-వేంపల్లి: భారత దేశపు ఐక్యత కోసం పోరాడిన దేశభక్తుడు, భారతీయ జనసంఘ్ పార్టీ వ్యవస్థాపకుడు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి సంధర్భంగా గురువారం వేంపల్లి స్థానిక బి.జె.పి. నేతలు ఘననివాళులు అర్పించారు. ఈ సంధర్భంగా బి.జె.వై.ఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగిశెట్టి సునీల్ గారు మాట్లాడుతూ "రాజకీయ నాయకుడు రాబోయే ఎన్నికల గురించి ఆలోచిస్తాడు, రాజనీతిజ్ఞుడు రాబోయే తరానికి గురించి ఆలోచిస్తాడు" అని భావితరాలకు ముందే చెప్పిన వ్యక్తి శ్యామా ప్రసాద్ ముఖర్జీ అని తెలిపారు. అలాగే భౌతిక సుఖాలే లక్ష్యంగా మనుషులను యంత్రాలుగా మార్చి పని చేయించే విధానాల ద్వారా ఏ జాతి గొప్పదనాన్ని సాధించలేదు. పాశ్చాత్యుల నైపుణ్యం ,విజ్ఞానం నుండి శక్తిని సంపాదించుకునే విధంగా మన సంస్కృతి , నాగరికతలతో విద్యావిధానాన్ని అనుసంధానం చేయడమే మన ఆదర్శం కావాలి అని చెప్పిన మహోన్నత వ్యక్తి అని తెలిపారు. ఈ తరం యువతకి శ్యామా ప్రసాద్ ముఖర్జీ గారు ఒక గొప్ప ఆదర్శప్రాయుడు అని తెలిపారు. ఈ కార్యక్రమం లో బి.జె.పి. జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్ గారు, జిల్లా ఉపాధ్యక్షురాలు సుష్మ , మునగాల ప్రసాద్ రెడ్డి , చరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందించి ఆదుకోండి

బ్రాహ్మణ సంఘానికి అర్చకుడి వినతి

విశాలాంధ్ర-పులివెందుల: ఆర్థికస్తోమతలేని కారణంగా ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న తనను తన కుటుంబానికి ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని బ్రాహ్మణ అర్చక పౌరోహిత ఐక్య వేదిక అధ్యక్షులు విజయ్‌బట్టర్‌కు అర్చకుడు దేశాయ్ గోపాలకృష్ణమూర్తి, ఆయన కుటుంబ సభ్యులు విన్నవించారు. ఆయన మాట్లాడు తూ పులివెందుల నియోజకవర్గం సింహాద్రిపురం పంచాయతీలో మూడు దశాబ్దాలుగా నివాసముంటు న్నానన్నారు. బతుకుదెరువు కోసం ఇక్కడ కొలువైన రామేశ్వరస్వామి ఆలయంలో అర్చకుడిగా పూజలు చేస్తున్నానని తెలిపారు. ఈ మధ్య కాలంలో రెండుకాళ్లు దెబ్బతిన్నాయన్నారు. వైద్యం కోసం కడప తిరుమల ఆసుపత్రిలో చికిత్సలు చేయించుకున్నానని వెల్లడించారు. అలాగే నాకుమారుడు స్థానిక వెంకటే శ్వరస్వామి ఆలయంలో అర్చకుడిగా సేవలందిస్తు న్నారన్నారు. నా కుమారుడికి ఈ మధ్యకాలంలో ప్రంకియటిక్ అనే వ్యాధి సోకిందన్నారు. ఆసుపత్రికి తీసుకెళితే ఆపరేషన్ చేయించాలని వైద్యులు సూచించినట్లు గోపాకృష్ణమూర్తి తెలిపారు. ఇందుకు సుమారు రూ. 2లక్షలకు పైబడి ఖర్చు అవుతుందని డాక్టర్లు తెలిపారన్నారు. పూటగడవడమే కష్టంగా ఉన్న తమకు రెండు లక్షలు ఖర్చు చేసి వైద్యం చేయించుకునే ఆర్థికస్తోమత తమ వద్దలేదన్నారు. అర్చక వేతనం కుటుంబ ఖర్చులకు సరిపోతుందన్నా రు. ఇలాంటి సమయంలో లక్షలాది రూపాయల ఖర్చుతో వైద్యం చేయించుకోవాలంటే తలకుమించిన భారమవుతోందని ఆవేదన వ్యక్తంచేశారు. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో దాతలు స్పందిస్తే తప్ప మరోమార్గం లేదన్నారు. ఆర్థికసాయం అందించి ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తిచేశారు. మరిన్ని వివరాలకు 630512 3916 సెల్ నంబరును సంప్రదించాల్సిందిగా ఆయన కోరారు.

ప్రపంచ జనాభ దినోత్సవ ర్యాలీ

విశాలాంధ్ర -కడప : ఖాజీపేట ప్రార్ధమిక ఆరోగ్య కేంద్రంలోని పుల్లూరు సచివాలయం పరిధిలో చైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో మరియు జిల్లా పరిషత్ హై స్కూల్ కొత్తపేట నందు ప్రపంచ జనాభా దినోత్సవం ఈ కార్యక్రమం లో డాక్టర్ ముబీన్ మాటాడుతూ "తల్లి మరియు బిడ్డ కోసం సరైన సమయంలో గర్భధారణ మధ్య అనంతరం గర్భ ధారణకు మరియు బిడ్డకు బిడ్డ కు కుటుంబ ప్రణాళిక అనేది అభివృద్ధి చెందిన భారత దేశానికి కొత్త గుర్తింపు మరియు దంపతులకు గర్వకారణం అని వివరించారు. అలాగే అధిక జనాభా వల్ల నాణ్యమైన వైద్యం విద్య ఆరోగ్యం, సరియైనా గృహ వసతి సరియైన పౌఉంష్టి ఆహారం అందరికి అందు బాటు లో ఉండవని అలాగే ప్రకృతి వనరులు కూడ త్వరలో అంతరించిపోయే అవకాశం ఉందని వివారిచారు తరువాత సమావేశానికి హాజరైన వారందరు చేత ప్రతిజ్ఞ చేయించారు అనంతరం పుల్లూరు, కొత్తపేట, పాటిమీదపల్లి, ఉపాధ్యలు మరియు అధ్యాపక బృందం అధిక జనాభ వల్ల కలిగే నష్టాన్ని గురించి వివరచారు. ఈ కార్యక్రమం లో ఆరోగ్య విస్తరణ అధికారి మాట్లా డుతూ ఒక్కరు లేక ఇద్దరు పిల్లల తో కుటుంబం పద్ధతులు పాటించి బిడ్డ బిడ్డ కు ఎడమ కనీసం మూడు సవంత్సరాలు తాత్కాలిక కుటుంబం ని యంత్రణ పద్ధతులు అవా లభిచావలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని తెలిపారు. అనంతరం కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గ్రామ ప్రధాన వీధుల్లోర్యాలీ నిర్వహిం చడం జరిగింది ఈ కార్యక్రమం లో ప్రార్ధమిక ఆరోగ్య కేంద్రం ఖాజీపేట స్టాఫ్ నర్స్. సుప్రజ, ఫార్మసీ ఆఫీసర్. వి. కేశవయ్య, ల్యాబ్ టెక్నీషియన్. దుర్గ ప్రసాద్ ఆశ నోడల్ ఆఫీసర్. ఈ. అరుణ కుమారిసూపర్ విసర్స్ ఏ. శోభన్ బాబు, బి. కృష్ణ ప్రియ, హెల్త్ అసిస్టట్, బి. సంతమ్మ, బి. సుజాత జి. ఇందిరమ్మ డి. వెంకటేశ్వ ర్లు, విజయభాస్కర్, డి. కృష్ణ మోహన్, సీహెచ్ఓఎస్, మహిత, శిరీష, ఏఎన్ఎం మెహరునిషా,ఆశలు, నూరజహాన్, పాల్గొన్నారు.

అధిక జనాభాతో అభివృద్ధికి ఆటంకం

విశాలాంధ్ర-గాలివీడు: అధిక జనాభాతో అభివృద్ధికి ఆటంకం కలుగుతుందని వైద్యాధికారిణి స్రవంతి రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని నూలివీడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఎంఈఓ పిల్లి నాగరాజుతో కలసి అంతర్జాతీయ జనాభా దినోత్సవం సందర్భంగా విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు జనాభా సమస్యలు, కుటుంబ నియంత్రణ ప్రాముఖ్యత, మాతా శిశు ఆరోగ్యం, గర్భనిరోధక సాధనాల వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించారు. అంతేగాక పెరుగుతున్న జనాభా వనరులను దెబ్బతీస్తోందని, నిరుద్యోగం, పేదరికం వంటి సమస్యలు సమాజానికి పెద్ద సవాళ్లుగా మారుతున్నాయని అన్నారు. జనాభా నియంత్రణకు అందరూ స్వచ్ఛందగా కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ దేవేంద్రారెడ్డి, ఎంపిహెచ్ఈఓ శ్రీనువాసులు,ఆరోగ్య సిబ్బంది, ఆశావర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలందరూ జనాభా నియంత్రణకు తోడ్పాటు అందించాలి

విశాలాంధ్ర - జమ్మలమడుగు : ప్రజలందరూ జనాభా నియంత్రణకు తోడ్పాటు అందించాలని డిప్యూటీ డిఎంహెచ్ఓ. డాక్టర్. పి. శాంతి కళ పేర్కొన్నారు. గురువారం జమ్మలమడుగు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కన్నెల్లూరు నందు ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం మన దేశంలో జనాభా బాగా పెరుగుతుందని జనాభా పెరుగుదలను నియంత్రించాలంటే ఒక్కరు ముద్దు - ఇద్దరు హద్దు అనే నినాదం పాటించాలన్నారు. బాల్య వివాహాలు చేయవద్దని సరైన వయసులోనే వివాహం చేయాలని అన్నారు. తల్లి బిడ్డ ఆరోగ్యం కోసం సరైన సమయంలో గర్భధారణ మరియు బిడ్డకు బిడ్డకు మధ్య అంతరం ఉండేలా కుటుంబ నియంత్రణ పద్ధతులు పాటించాలన్నారు. చిన్న కుటుంబం - చింతలేని కుటుంబం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో యుపిహెచ్ సి కన్నెల్లూరు, నాగులకట్ట మెడికల్ ఆఫీసర్స్ డాక్టర్. తాహిర, డాక్టర్. ఖాదర్ భాష మరియు సిబ్బంది పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామీణ నీటి పారుదల సంస్థ:: కడప విభాగం

షార్ట్ టెండరు ప్రకటన

టెండర్ నోటీసు : 03/ఇఇ/ఆర్‌ఐసి/ కెడిపి/ 2024-25 తేది: 11-07-2024

వైఎస్ఆర్ జిల్లా యందు 85.00 లక్షల అంచనా విలువ గల 15 వ Finance Commission గ్రాంట్స్ క్రింద మంజూరు అయిన 03 పనుల కొరకు సీలు వేసిన టెండర్లు కోరబడుతున్నవి. టెండరు షెడ్యూలు దరఖాస్తు చివరి తేది 16.07.2024 టెండరు స్వీకరణకు చివరి తేది: 20.07.2024 మ|| 3.30 గంటల వరకు .

మిగతా వివరములకు కార్యాలయ పనివేళ యందు సంప్రదించవలసినదిగా కోరడమైనది.

సం/- **కార్యనిర్వాహక ఇంజనీర్, కడప డివిజన్, కడప**

డయాలసిస్ సెంటర్‌ను ఏర్పాటు చేయండి

మంత్రి సత్యకుమార్‌కు వినతి

విశాలాంధ్ర-వేంపల్లె: వేంపల్లి ప్రభుత్వ ఆసుపత్రి లో కిడ్నీ రోగులను దృష్టిలో పెట్టుకొని డయాలసిస్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరి ప్రసాద్ అన్నారు. ఆ మేరకు మేరకు అనంతపురంలో రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ని కలిసి వినతి పత్రం అందించారు. అనంత రం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం అసమర్థత కారణంగా అసంపూర్తిగా నిలిచిపోయిన ఆసుపత్రి భవన నిర్మాణానికి నిధులు కేటాయించా లని మంత్రి ని కోరినట్లు చెప్పారు. అలాగే తొమ్మిది మంది వైద్యులు ఉండాల్సి ఉండగా ఐదు మంది మాత్రమే ఉన్నారని మిగిలిన నలు గురిని నియమించి వేంపల్లి ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు కృషి చేయాలని తెలిపారు. ఎక్స్ రే మిషన్ కు టెక్నీషియన్ ను నియమించాలని కోరడం జరిగిందని తెలిపారు. వేంపల్లి ప్రభుత్వ ఆసుపత్రి ఐదు మండలాలకు కూడలి కావడంతో ఆసుపత్రిలో అన్ని సౌకర్యాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరగా మంత్రి సానుకూలంగా స్పందించి త్వరలోనే అన్ని విభాగాలకు వైద్యులను నియమించి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని హామీనిచ్చినట్లు తెలిపారు.

దోమల నివారణకు ఏసిఎం పిచికారి

విశాలాంధ్ర-లింగాల: దోమల నివారణ కోసం లింగాల ప్రభుత్వ వసతి గృహలలో దోమల నివారణ కోసం లింగాల ఎస్.సి, బి.సి వసతి గృహలలో అలాగే డా:బి.ఆర్ అంబేద్కర్ ప్రతిభ గురుకుల పాఠశాలలో గురువారం ఆల్ఫాసైపర్ మిత్రిన్ పిచికారీ చేసినట్లు సబ్ - యూనిట్ అధికారి సిద్దయ్య తెలిపారు అయన మట్లాడుతూ హాస్టల్ సెలవులు పూర్తి చేసుకొని పునః ప్రారంభించడంతో ముందు స్తు జాగ్రత్త చర్యలుగా జిల్లా మలేరియా అధికారి మనోరమ ఆదేశాల మేరకు ఆల్ఫాసైపర్ మిత్రిన్ పిచికారీ చేయడమైనదన్నా రు. ఈ ఆల్ఫాసైపర్ మిత్రిన్ 10 నుండి 12 వారాల వరకు దాని పని సామర్థ్యం కలిగి ఉంటుంద న్నారు. స్ప్రేయింగ్ చేసిన ప్రదేశంలో దోమ వాలితే నిముషాల్లో చనిపోతుందని సిద్దయ్య అన్నారు. సి. హెచ్.ఓ శివరాం మాట్లాడుతూ విద్యార్థులు దోమ కాటుకు గురి కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. దోమ కాటు వలన మలేరియా,డెంగ్యూ, చికెన్ గునియా, మెదడు వాపు వ్యాధి, పైలేరియా వంటి వ్యాధులు వస్తాయన్నారు. ఈ కార్యక్రమములో పి. హెచ్.ఎన్ కుసుమ కుమారి ఆశా కార్యకర్తలు శివ నారాయణమ్మ, చంద్రకళ పాల్గొన్నారు.

పరిమిత కుటుంబం ఎంతో ఉత్తమం

విశాలాంధ్ర-తొండూరు: బావితరానికి పరిమిత కుటుంబం ఎంతో ఉత్తమమని డాక్టర్ అరివుల్లా తెలిపారు. ప్రపంచ జనాభా దినోత్సవం పురస్కరించుకొని తొ%శీ%డూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో గురువారం ప్రపంచ జనాభా దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లో డాక్టర్ అరీఫుల్లా మాట్లాడుతూ అధిక జనాభా అభివృద్ధికి ఆటంకమని.. చిన్న కుటుంబం ద్వారానే ఆరోగ్యం.విద్య,ఆర్థిక అభివృద్ధి సాధ్యమన్నారు. కావున పరిమిత కుటుంబము పాటించడం ఉత్తమం అన్నారు.. ఈ సందర్భంగా విద్యార్థులతో నిర్వహించిన ర్యాలీ యందు చిన్న కుటుంబం - చింతలు లేని కుటుంబము.కుటుంబ సంక్షేమం - దేశ సౌభాగ్యం, బాల్య వివాహాలు వద్దు - సరైన వయసులో వివాహం ముద్దు వంటి నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ మల్లయ్య, ఉపాధ్యాయులు, ఆరోగ్య కార్యకర్తలు ఆంజనేయులు,శుక్రు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

తాళాలు ఎలా వేస్తారు !

పనులు పూర్తి అయిన భవనాలను అప్పగించాలి- భవనాలను స్వాధీనం చేసుకోండి

గైర్హాజరైన అధికారులకు షోకాజ్ నోటీసులు: సమావేశంలో ప్రత్యేక అధికారిని డాక్టర్ కె.శాంతి

విశాలాంధ్ర-యర్రగుంట్ల : నిర్మాణం పనులు పూర్తి అయిన ప్రభుత్వ కార్యాల యాల భవనాలకు సంబందిత కాంట్రాక్టర్లు తాళాలను ఎలా వేస్తారని మండల ప్రత్యేక అధికారిని డాక్టర్ కె.శాంతి ఘాటుగా ప్రశ్నించారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సభాభవనంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆమె కాంట్రాక్టర్ల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయా శాఖల అధికారులు తమ పరిధిలోని అంశాలను వివరించే సమయంలో పంచాయతీరాజ్ శాఖ ఏఈ వినయ్‌కుమార్ మాట్లాడుతూ మండల పరిధిలో సచివాలయాలు, ఆర్బీకెలు, డిజిటల్ గ్రంథాలయాలు, విలేజ్ క్లీనిక్‌లకు సంబంధించి నిర్మాణం పనుల వివరాలను చెప్పుకొచ్చారు. అయితే వీటిలో నిర్మాణం పనులు పూర్తి అయిన భవనాలకు కాంట్రాక్టర్లు తాళాలు వేశారని గుర్తుచేయడంతో ప్రత్యేక అధికారిని డాక్టర్ శాంతి అలా ఎలా తాళాలు వేస్తారంటూ మండిపడి తక్షణం వాటిని స్వాధీనం చేసుకోవాలని ఏఈని ఆదేశించారు. నిర్మాణం పనులకు సంబంధించి బిల్లులు రూపొందించారా లేదా అని ఆమె ఏఈని ప్రశ్నించారు. ఇందుకు ఏఈ సమాధా నమిస్తూ తాము వాటిని నమోదు చేసి ఉన్నతాధికారులకు నివేదించామని వివరించారు. కాంట్రాక్టర్లు బిల్లులు మంజూరయ్యే వరకు వేచిచూడాలని అధికారాన్ని తమచేతుల్లోకి తీసుకోవడం చట్టవిరుద్ధమని ఆమె తేల్చిచెప్పారు. వెంటనే ఆయా భవనాలను స్వాధీనపరచుకొని ఆయా శాఖలకు అప్పగించాలని ఆమె సూచించారు. సమావేశంలో కోడూరు సర్పంచ్ కె.వాసుదేవరెడ్డి, చిలమకూరు ఎంపీటీసీలు నవీన్‌కుమార్, కొండయ్య మాట్లాడుతూ పలు ప్రజా సమస్యలను సభ దృష్టికి తెచ్చారు. కోడూరు సర్పంచ్ ఉపాధి హామీ, వ్యవసాయ శాఖల సిబ్బంది పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. మండల తాహసీల్దార్ సౌజన్యలక్ష్మీ మాట్లాడుతూ సభ్యులు సమస్యలపై వినతిపత్రం అందిస్తే తప్పక పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కాగా సమావేశానికి గైర్హాజరైన చిలమకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ప్రత్యేక అధికారిని డాక్టర్ శాంతి నిర్ణయించారు. సమావేశాలకు ప్రతి అధికారి రావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆమె అభిప్రాయపడ్డారు. మండల పరిషత్ ఉపాధ్యక్షులు మల్లు వెంకటమోహన్‌రెడ్డి, పొన్నాశీను సమావేశానికి అధ్యక్షత వహించగా కార్యక్రమంలో ఎంపీడీఓ జాషువా, మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్‌రెడ్డి, సీడీపీఓ ముంతాజ్‌బేగం, ఆయా శాఖల అధికారులు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

నారా లోకేష్‌ను కలిసిన సూర్యనారాయణరెడ్డి

విశాలాంధ్ర-అట్లూరు : తెలుగుదేశం పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా నని వారిని కాపాడుకునే బాధ్యత వ్యక్తిగ తంగా నాదేనని భరోసా ఇస్తూ కార్యకర్తలకు అండగా నిలవాలని తెలియజేసిన పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఏపీ విద్యాశాఖ మరియు ఐటీ శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ ను తెలుగుదేశం పార్టీ బద్వేల్ నియోజకవర్గం క్రియాశీల నాయకులు ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్ మంచూరి సూర్య నారాయణరెడ్డి మంత్రి నారా లోకేష్ బాబుకు సూచించారు. బుధవారం ఉండవల్లి మంత్రి నారా లోకేష్ నివాసం లో బద్వేల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ రితీష్ కుమార్ రెడ్డి, వారి సతీమణి యువ నాయకురాలు లీలా కైవల్య రెడ్డి, నియోజకవర్గ ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ రోశన్న,బద్వేల్ నియోజకవర్గం క్రియాశీల నాయకులు ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్ మంచూరి సూర్యనారాయణ రెడ్డి లు భేటీ అయ్యారు. అనంతరం ఓటమిక గల కారణాలను పై పూర్తిస్థాయిలో మంత్రి నారా లోకేష్ తో తాజా రాజకీయ పరిస్థితులపై చర్చించినట్లు సమాచారం. ఎన్నికల అనం తరం జరిగిన పార్టీ పరిణామాలపై చర్చించి పలు సూచనలు ఇచ్చారన్నారు.పార్టీ కోసం కష్టపడిన నాయకులు కార్యకర్తలను కాపాడుకునే బాధ్యత వ్యక్తిగతంగా నాదేనని భరోసా ఇస్తూ కార్యకర్తలకు అండగా నిలవాలని సూచించారు. అంతేకాకుండా ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేపడుతున్న ప్రభుత్వ కార్యక్రమాలు విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించినట్లు తెలిపారు. అలాగే ముఖ్యంగా నియోజకవర్గ పరిధిలో ఉన్నత స్థాయి అధికారుల తీరుపై మంత్రికి ఫిర్యాదు చేసినట్లు తెలియజేశారు. నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేయాలని అలాగే ఎన్నో కష్టాలను తట్టుకొని పార్టీకి అండగా నిలబడిన కార్యకర్తలకు నాయకులకు నామినేట్ పదవుల్లో సమ న్యాయం కల్పించాలని కోరారు.

కోతుల బెడద నివారించాలని వినతి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప కేంద్రియ విద్యాలయంలో కోతుల బెడద నివారించాలని, కేంద్రియ విద్యాలయ పేరెంట్స్ అసోసియేషన్ నాయకులు, కార్పొరేషన్ కమిషనర్ పేషి లో క్యాంప్ క్లార్క్ గారికి వినతి పత్రం అందజేశారు. ప్రతీ రోజు కేవీ ప్రాంగణంలో కోతులు విద్యార్థుల లంచ్ క్యారియర్లు లాక్కెలుతున్నాయని,రెండు నెలల క్రితం రియా అనే 1వ తరగతి విద్యార్థిని ఒక కోతి కరిచి గాయపరిచిందని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు. రోజు పది మంది దాకా విద్యార్థుల లంచ్ క్యారియర్లు లాక్కెలుతున్నాయని,స్కూల్ సిబ్బంది కోతులను తరిమే ప్రయత్నంలో,వారి మీదికి కరవటా నికి వచ్చి, భయాందోళనకు గురించేస్తున్నాయన్నారు. క్లాసులు జరిగే సమయంలో కోతులు క్లాస్ రూముల లోనికి వచ్చి ఇబ్బంది పెడుతున్నాయన్నారు. కేంద్రి య విద్యాలయంలో కోతుల నివారణకు చర్యలు తీసు కోవా లని వినతి పత్రం లో కమిషనర్ ను కోరా రు. కేంద్రి య విద్యాలయ స్కూల్ చిల్డ్రన్ పేరెంట్స్ అసో సియే షన్ ట్రెజరర్ జితేంద్ర, రూట్ 3 కన్వీనర్ దుర్గా ప్రసాద్, కో కన్వీనర్ నరసింహులు, రూట్ 5 కోకన్వీ నర్ శాంసన్ అనిల్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికీ వ్యాక్సిన్ అందించాలి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: క్షయ వ్యాధి నిర్మూల నకు 60 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు షుగర్ వ్యాధిగ్రస్తులకు టీబీ వ్యాధిగ్రస్తులకు అర్హులైన ప్రతి ఒక్కరికి అడల్ట్ బి సి జి వ్యాక్సిన్ ను అందించాలని రాష్ట్ర పర్యవేక్షకుడు రవీంద్ర కుమార్ జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ శైలజ తెలిపారు. గురువారం గున్నికుంట్ల ఆరోగ్య ఉప కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. వ్యాక్సిన్ సిబ్బంది అందిస్తున్నప్పుడు పరిశీలించారు.

13వ వార్డులో పర్యటించిన కమీషనర్, కౌన్సిలర్

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు మున్సిపల్ పరిధిలోని 13వ వార్డులో పర్యటించిన కమీషనర్ మరియు కౌన్సిలర్ ఇర్ఫాన్ బాష, శివాలయం సెంటర్, మైదుకూరు రోడ్డు, శ్రీనివాసనగర్ మరియు సున్నంబట్టి వీధుల్లో పర్యటించి అక్కడ పారిశుద్ధ్య సమస్యల గురించి కౌన్సిలర్ ఇర్ఫాన్ కమీషనర్‌కు వివరించి వాటిని పరిష్కరిం చాలని కోరారు. సానుకూలంగా స్పందించిన కమీషనర్ తక్షణమే అధికారులకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న సున్నంబట్టి వీధిలో గత ప్రధాన కాలువ సమస్యను పరిష్కరించాలని కోరారు.

అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: సర్వోదయ ఇంట 'గ్రేటెడ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ (ఎస్ఐఆర్‌డీఎస్) ఆధ్వర్యంలో ప్రపంచ జనా భ దినోత్సవం పురస్కరించుకొని పట్టణంలోని అనిబిసెంట్ మున్సిపల్ హూస్కూల్ నందు అవగాహన సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సమావేశంలో టీబీ రోడ్డు పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా.ఎన్ హిమబిందు పాల్గొని మాట్లాడుతూ పెరుగుతున్న జనాభా ప్రగతికి అవరోధం అన్నారు. అనంతరం పుర వీధులలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో ఎస్ఐఆర్‌డి సొసైటీ ప్రెసిడెంట్ ఎంవీ సుబ్బారెడ్డి, స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థు లు, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

మైనారిటీ నిధులను గోల్‌మాల్ చేసిన వారిని అరెస్టు చేయాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : మైనార్టీ నిధులను గోల్ మాల్ చేసిన మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి తో పాటు మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ భాషను అరెస్టు చేయాలని కడప మాజీ డిప్యూటీ మేయర్ టిడిపి నేత ఆరిపుల్లా డిమాండ్ చేశారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం 15,931 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేసిందన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రంలో ఉండే మైనార్టీలకు 11,324 కోట్ల రూపాయల నిధులను ఖర్చు చేసినట్లు చూపించిం దన్నా రు. అయితే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఎక్కడే కాని రాష్ట్రంలో ఉండే మైనార్టీలకు కోసం నిధులను ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదనని ఆరోపించారు. రాష్ట్రంలో మైనార్టీలకు మెడికల్ క్యాంపుల కోసం100 కోట్లు రూపాయలు, యువత స్కిల్ డేవలప్మెంట్ కోర్సు కోసం 400 కొట్లు రూపాయలు ఖర్చు చెసినట్లు వైసీపీ ప్రభుత్వం చూపించదన్నారు. కేంద్ర ప్రభుత్వం కేటాయిం చిన నిధులపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయిడు సిబిడి విచారణ చేసి నిదులను స్వాదినం చేసుకుని, దోషులను అరెస్ట్ అరెస్ట్ చేయాలన్నా రు. రాష్ట్రంలో వాక్ఫ్ బోర్డు ఆస్తులను జగన్మోహన్ రెడ్డి దౌర్జన్యం చేశారని, సియం చంద్రబాబు నాయుడు వాక్ఫ్ బోర్డు ఆస్తులను స్వాదినం చేసుకోవాలన్నారు...ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకుడు అబ్దుల్,టిడిపి నాయకుడు శామీర్ బాషా పాల్గొన్నారు.

మలబార్ గోల్డ్ డైమండ్‌లో ఆర్టీ ప్రీ బ్రాండెడ్ జువెలరీ షో

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షో లో ఆర్టీ ప్రీ బ్రాండెడ్ జువెలరీ ఈ నెల 11తేది నుండి 14వ తేదీ వరకు కడపలో ప్రవేశపెట్టడం జరిగి నది. ఈ కార్యక్రమానికి ముఖ్య అధితులుగా డాక్టర్ ముంతాజ్ బేగం, డాక్టర్ ఖదీరున్నిసా, డాక్టర్ ఆయేషా హాజరై ప్రారంభించారు. కార్యక్రమంలో బ్రాంచ్ హెడ్ లిసన్ సత్యన్ మార్కెటింగ్ మేనేజర్ ఇషాక్ బాష మాట్లాడుతూ ఈనెల 11 నుంచి 14వ తేదీ వరకు ప్రత్యేక షో ఉంటుందని పేర్కొన్నారు.నాణ్యతకు మలబార్ డైమండ్స్ కట్టుబడి ఉంది. 29 దశలో నాణత పరీక్షలను నిర్వ హించడం తద్వారా నాణ్యతగల వజ్రాభరణాలు అందిస్తుం దన్నారు.మా మలబార్ గోల్డ్, వజ్రాభరణాలు, డైమండ్స్ ప్రదర్శిస్తున్నామని తెలిపారు. ప్రజల సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సాగు హక్కు పత్రాలకు దరఖాస్తులు

తాహసీల్దార్ సౌజన్యలక్ష్మీ

విశాలాంధ్ర-యర్రగుంట్ల : కౌలు రైతులు సాగుహక్కు పత్రాలు పొందుటకు దరఖాస్తు లు నమోదు చేసుకోవాలని మండల తాహసీల్దార్ సౌజన్య లక్ష్మీ కోరారు. కౌలు రైతులు ఈ పత్రాలు పొందుటకు గ్రామ సచివాలయాలు లేదా గ్రామ రెవెన్యూ అధికారులను సంప్ర దించాలని తాహ సీల్దార్ కోరారు. ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని మండలం లోని కౌలు రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

నిషేదం నీరుగారేలా!

(మొదటి పేజీ తరువాయి) అన్నది ఇప్పుడు ప్రశ్నార్ధ కం మారింది. నిజమైన మత్స్యకారులు మాత్రం ఇలాం టివి ఇవ్వకూడదని స్పష్టం చేస్తున్న తరుణంలో జిల్లాలో జ రుగుతున్న అక్రమ చేపల వేట, ఇలాంటి అను మతులపై ఉన్నతాధికారులు ఎలాంటిచర్యలు చేపడతారో చూడాలి.

భవన నిర్మాణ కార్మికులను ఆదుకోవాలి

విశాలాంధ్ర -రాజంపేట: నూతన ప్రభుత్వం ఏర్పడి రెండు నెలలు పూర్తి అవుతున్నప్పటికీ ఇసుక కొరతతో భవన నిర్మాణ కార్మికులు పూట గడవక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుందని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గాలి చంద్ర అన్నారు. గురువారం కార్మికులతో కలిసి ఆర్డిఓ మోహనరావుకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 70 రోజులుగా ఇసుక లేక రాజంపేటలో నిర్మాణాలు ఆగిపోవటం జరిగిందన్నారు.కొత్త ప్రభుత్వం ఏర్పాటైతే ఇసుక ఉచితంగా ఇస్తామని నిర్మాణాలు మొదలవతాయని కార్మికులకు జీవనోపాది దొరుకుతుందని సంతోష పడ్డారన్నారు. .ప్రభుత్వం ఇసుక ఉచితంగా 8 వ తేదీ రాష్ట్రం వ్యాప్తంగా నిలువ ఉన్నా ఇసుక డంప్లా ద్వారా అమలు చేస్తున్నా, ఇక్కడ డంపింగ్ లేనందువలన రాజంపేటకు నిరాశ ఎదురైందన్నారు.ఎక్కడో 45 కి.మీ ల సిద్దవటం దగ్గర ఇసుక ఇస్తున్న అధిక దూరం వల్ల దాదాపు ఒక ట్రాక్టర్ 7 వేలకు ఇసుక కొనగోలు చేయ లేక యజమానులు పనులు ఆపేశారన్నారు. .ఇక్కడ డం పింగ్ లేనందువలన రాజం పేటకు నిరాశ ఎదురైంద న్నారు. ఇటు వంటి నేపథ్యం లో కార్మికులకు పనులు లేక కుటుం బాలను పోసించలేక అప్పులపాలు అవుతున్నా రన్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ప్రత్యేక అనుమతి తీసుకొనివచ్చి కార్మికులను ఆదుకోవాలని ఆర్డీవో దృష్టికి తీసుకెళ్లారు. కార్మికుల సమస్యలపై స్పందించిన ఆర్డీవో ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి న్యాయం చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గాలి చంద్రయ్య, ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు ఎంఎస్ రాయుడు, మహమ్మద్ హుస్సేన్, నరసింహ, పి.సుబ్రహ్మ ణ్యం ,ఇ.రమణ జయరాం, శ్రీనివాసులు, జమాల్ బాషా, కె.రమణ, వెంకట స్వామి, క్రిస్టయ్య పాల్గొన్నారు.

ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ర్యాలీ

విశాలాంధ్ర- సిద్దవటం : సిద్దవటం మండలం పి కొత్తపల్లి ప్రైమరీ హెల్త్ సెంటర్ మహిళా వైద్యాధికారి డాక్టర్ రంగలక్ష్మి ఆధ్వర్యంలో గురువారం ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యా ర్థులతో పి కొత్తపల్లి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్ర మంలో మండల వైద్యాధికారి డాక్టర్ రంగలక్ష్మి హెల్త్ సూపర్వైజర్ రామ్మోహన్, స్టాఫ్ నర్స్ రాజమ్మ, ఫార్మసీ, ప్రకాష్ ఎఫ్ ఎన్ ఓ హరిత హెడ్మాస్టర్ మూర్తి ఉపాధ్యా యులు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళా వైద్యాధికారి డాక్టర్ రంగ లక్ష్మి మాట్లాడుతూ జులై 11వ తేదీన ప్రపంచ దినోత్సవం సందర్భంగా విద్యార్థులచే అవగాహన కార్యక్రమం ర్యాలీ నిర్వహిస్తున్నామని జనాభా అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ సలహాలు సూచన లు తీసుకోవాలని సూచిం చారు తల్లి బిడ్డ శ్రేయస్సు కోసం సరైన సమయంలో గర్భధారణ బిడ్డకు బిడ్డకు ఎడమ, గురించి తెలియజేశారు. అలాగే అధిక జనాభా వల్ల నాణ్యమైన వైద్యము విద్య ఆరోగ్యం సరైన గృహ వసతి పౌష్టికాహారం అందరికీ అందుబాటులోకి ఉండవని ప్రకృతి వనరులు కూడా త్వరగా అంతరించిపోయే అవకాశం ఉందని తెలియజేశారు.

మండలంలో అధికారుల పనితీరు సరి లేదు

అధికారులపై పుట్టా మండిపాటు

విశాలాంధ్ర - బ్రహ్మంగారి మఠం : మండల ప్రజా సమస్యలపై మండల సర్వసభ్య సమావేశంలో గత మూడు నెలలకు ఒకసారి జరిగే సమావేశంలో ఎక్కువ శాతం శాఖల వారీగా అధికారులు సమస్యలు ఉన్నాయని మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ తీవ్రంగా అధికారులపై మండిపడ్డారు కొన్ని శాఖలు అధికారులు మండల సర్వసభ్య సమావేశానికి హాజరు కాకపోవడం అధికారులపై చర్య తీసుకోవాలని మండల అభివృద్ధి అధికారికి హెచ్చరిక జారీ చేశారు సమావేశానికి హాజరుకాని అధికారులు జిల్లా అధికారులకు దృష్టికి తీసుకెళ్లానని పుట్ట తెలిపారు బ్రహ్మంగారిమఠం మండల సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ సమీక్షంలో మండల అధ్యక్షులు వీరనారాయణరెడ్డి అధ్యక్షా సమావేశాన్ని నిర్వయించారు బ్రహ్మంగారిమఠం మండల ప్రజా సమస్యలను అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తు న్నారని వారి నిర్లక్ష్యం ధోరణి మానుకొని ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలని మళ్లీ జరగబోయే మండల సర్వసభ్య సమావేశానికి సమస్యలు పరిష్కరించే విధంగా చూడాలని ఎక్కువ శాతం శాఖల వారీగా సమస్యలు ఉన్నాయని ఏ మండలంలో లేని సమస్యలు బ్రహ్మంగారిమఠంలో ఉండడం తన సొంత మండలం గా ప్రజలకు సేవ చేసేందుకు అధికారంలోకి వచ్చామని ప్రతి అధికారి ప్రజలకు అందు బాటులో ఉండి ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా చూడాలని లేనిపక్షంలో అధికారులు చర్యలు తీసుకోవడం జరుగుతుందని మండలంలో భూ సమస్యలు అధికంగా ఉన్నాయని పేదవాడికి న్యాయం జరిగే విధంగా చూడాలని రెవెన్యూ శాఖ అధికారులు భూ సమస్యలను పరిష్కరించి గతంలో ఇచ్చిన భూములను పక్క గా ఉండే లబ్దాలనుకే ఉండే విధంగా చూడాలని భూకబ్జాకు పాల్గొన్న వారిపై చర్యలు తీసుకొని వారిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని వందల ఎకరాలు ఆక్రమణలకు గురి అయ్యాయన్ని వాటిపై గ్రామ సర్వేలు ఏర్పాటు చేసి భూ కమిటీలను సమస్యలను పరిష్కరించే విధంగా చూస్తామని త్వరలో జిల్లా అధికారులు కలెక్టర్ తీసుకెళ్లి స్మశాన వాటిక లకు ఆక్రమణ గురైన అన్ని సర్వే చేయాలని స్మశాన వాటికకు మౌలిక సదుపాయాలు కాంపౌండ్ వాల్ త్వరలో పనులు ప్రారంభిస్తామని కులాలకు మతాలకు అతీతంగా స్మశాన వాటికలు ఏర్పాటు చేస్తామని ఏపీ ఆర్టీసీ బస్టాండ్ బస్సు షెల్టర్ ఏర్పాటుకు శ్రీకారం చూస్తామని ప్రభుత్వ భూమి సర్వేలో భాగంగా ల్యాండ్లు చూపించాలని అధికారులు పెట్టాలన్నారు బ్రహ్మ సాగర్ గేట్లు మరమ్మత్తు పనులను చేసేందుకు టెండర్లు పిలుస్తామని బ్రహ్మ సాగర్ కింద ఉన్న ప్రతి చెరువుకు ఇరిగేషన్ ద్వారా నీటిని అందించి ప్రతి రైతు సాగునీరు అందించేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు జరగబోయే మండల మీటింగ్ కు పనులన్నీ పూర్తి చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తాహశీల్దార్, శ్రీనివాసులు, మండల అభివృద్ధి అధికారి శివమల్లేశ్వరప్ప, డిప్యూటీ తాహశీల్దార్ జాన్సన్, మండల స్థాయి అధికారులు సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు, చెన్నుపల్లి సుబ్బారెడ్డి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పోలిరెడ్డి,, శ్రీ యపురెడ్డి శ్రీనివాసరెడ్డి ఎల్లటూరు సాంబశివరెడ్డి, పార్టీ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

కాపునాడు రాష్ట్ర కార్యదర్శిగా కటిక సుబ్రమణ్యం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : రాష్ట్ర కాపునాడు సంక్షేమ సంఘం రాష్ట్ర కార్య దర్శిగా కటికం సుబ్రమ ణ్యం ను నియమిం చారు. సుబ్రమణ్యం కుల సంక్షేమం కోసం చేసిన సేవలను రాష్ట్ర అధ్యక్షులు నారా యణస్వామి గుర్తించి రాష్ట్ర కార్యదర్శిగా నియమిం చారు. కాపునాడు రాష్ట్ర అధ్యక్షు లు నుండి నియామక ఉత్తర్వులు అందుకు న్నారు. సుబ్రమణ్యం మాట్లాడుతూ రాష్ట్ర బలిజ తెలగ,ఒంటరి,కాపు కులస్తులకు అన్యాయం జరిగితే సహించను న్యాయం కోసం పోరాడుతానన్నారు.వారికి అండగా నిలబడి సమస్యల పరిష్కారం కోసం ఉద్యమిస్తా న్నారు.కాపు కులస్తుల ప్రయో జనాల కోసం వారి శ్రేయస్సు కోసం అహ ర్నిశలు అందుబాటులో ఉంటూ పనిచేస్తా న్నారు.నాకు కట్టబెట్టిన రాష్ట్ర కార్యదర్శి పదవికి న్యాయం చేస్తానన్నారు. సమస్య యంతో పనిచేస్తూ రాష్ట్ర బలిజ తెలగ ఒంటరి కాపు కులస్తులను బలోపేతం చేస్తానన్నారు. రాష్ట్ర కాపునాడు సంక్షేమ సంఘం నియమ నిబంధనలకు కట్టుబడి పని చేస్తానన్నారు.కటికం సుబ్రమణ్యం ను కాపునాడు రాష్ట్ర కార్యదర్శిగా నియామకం పట్ల బలిజ,తెలగ,ఒంటరి కాపు కులస్తులు హర్షం వ్యక్తం చేశారు.

షేక్ అబ్దుల్లాకు సేవా రత్న అవార్డు

విశాలాంధ్ర -రాజంపేట: రాజంపేట పట్ట ణానికి చెందిన గొప్ప సేవా సంఘసంస్కర్త వివిధ స్వచ్ఛంద సంస్థలో పనిచేసినటు వంటి వ్యక్తి రాజంపేటకు అందరికి సుపరిచితులు అయిన షేక్ అబ్దుల్లా సేవలకు మెచ్చి లైన్స్ క్లబ్ ఆఫ్ రాజంపేట మరియు విజన్స్ స్వచ్ఛంద సేవా సంస్థల ఆధ్వర్యంలో ఆయనకు సేవా రత్న అవార్డు ను ఇవ్వడం జరిగిందని విజన్స్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు పోతు గుంట రమేష్ నాయుడుఅన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజంపేటలో లైన్స్ క్లబ్, మానవతా స్వచ్ఛంద సంస్థ, హెల్పింగ్ హ్యాండ్ స్వచ్ఛంద సంస్థ లో పనిచేస్తూ నిత్యం ప్రజలకు ఏదో ఒక సేవా కార్యక్ర మంలో పాల్గొంటూ వస్తున్న వ్యక్తి షేక్ అబ్దుల్లా అని అన్నారు. వారికి లైన్స్ క్లబ్ పూర్వ గవర్నరైన భయ్యా రవికుమార్, చిన్నపరెడ్డి చంద్ర ప్రకాష్ ఇతర లైన్స్ క్లబ్ సభ్యులతో కలిసి వారికి ఘనంగా సన్మానిం చి అవార్డు ప్రధానం చేయడం జరిగిం దన్నారు. ఈ కార్యక్రమంలో గంగనపల్లి వెంకటరమణ వారికి ఒక ప్రశంసా పత్రము అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ సభ్యులు పిడికిటి నాగేశ్వరరావు, సుబ్రహ్మణ్యం రాజు, పెనిగలుపాటి చంద్ర, మాజీ లైన్స్ క్లబ్ అధ్యక్షులు నాసరుద్దీన్, సంబావు వెంకట రమణ, కృష్ణ కుమార్, నరసింహరాజు, పిడికిటి సంతోష్, నరసింహ లక్ష్మీనారా యణ, రామచంద్ర రాజు, డాక్టర్ బాల రాజు, డాక్టర్ నవీన్ పాల్గొన్నారు.

70, 71 జీవోలను రద్దు చేయాలి

ఏపిపిటిడి ఎంప్లాయిస్ యూనియన్

విశాలాంధ్ర–రాజంపేట: కార్మికుల ఉసురు తీస్తున్న 70, 71 జీవోలను వెంటనే రద్దు చేయాలని ఏపీపీ టి డి ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి బీసీ శేఖర్ అన్నారు. గురువారం ఏపీఎస్ఆర్టీసీ డిపో ఆవరణలో ఎంప్లాయిస్ యూనియన్ 73వ ఆవిర్భావ వేడుకలు ఎంప్లాయిస్ యూనియన్ డిపో కార్యదర్శి కె.మౌలా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జెండాలు ఎగురవేసి మిఠాయిలు పంచుకొని ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా కార్యదర్శి బీసీ శేఖర్ మాట్లాడుతూ ఎంప్లాయిస్ యూనియన్ సాధించిన విజయాల గురించి వివరించారు. గతంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో తీసుకొచ్చిన 1/2019 సర్కులర్ ఆర్టీసీ కార్మికులకు శ్రీరామరక్షగా ఉండేదని కొనియాడారు. ప్రస్తుతం కార్మికులను వేధిస్తున్న జీవో నెంబర్ 70, 71ని రద్దు చేయాలని, డ్రైవర్ మరియు కండక్టర్లకు వెంటనే నూతన డ్యూటీ చార్ట్ వేయించాలని కోరారు. ఈ కార్య క్రమంలో డిపో అధ్యక్షులు సుబ్బయ్య, ముఖ్య సలహాదారులు చలపతి, శంకరయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ స్టాలిన్, గ్యారేజీ కార్యదర్శి వెంకటసుబ్బయ్య, చంద్ర, మస్తాన్, భాష, ప్రసాద్, బలరాం, శ్రీనివాసులు కాటయ్య, షేక్షా,సుధాకర్ పాల్గొన్నారు.

తృటిలో తప్పిన పెను ప్రమాదం

విశాలాంధ్ర – కమలాపురం : ఈ చిత్రంలో చూ స్తున్న ప్ర మాదం స్థానిక రైల్వే గేట్ సమీపంలో గురువా రం ఓ మినీ లారీ ఐరన్ ఆంగ్లర్లు రేకులు తో తాడిపత్రి నుండి కమలాపురం మీదుగా కాజీపేటకు చేరుకోవాల్సిన తరుణంలో కమలాపురం రైల్వే గేట్ వద్ద రాగానే ఓవర్ లోడ్ తో వస్తున్న మినీ లారీ వెనుక వైపు భాగమంతా ఏటువాలుగా నిలిచింది. ప్రమాదవశాత్తు లారీ ఎనుకువైపు ఎవరు లేకపోవడంతో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు నిత్యం రైళ్లతో గేటు సమస్య ఉండడంతో గేటు వేస్తున్న తరుణంలో మినీ లారీ కమలాపురం ఇటువైపు నుండి అటువైపుకు వెళ్లేందుకు ఉండగా మినీ లారీలో అధికలోడు ఉండడంతో ఈ ఘటన చోటు చేసుకుంది రవాణా శాఖ అధికారులు వాహన చోదకులకు అవగాహన కలిగిస్తున్న ప్పటికీ వాహన చోదకులకు పరిమితి మించి బరువును వేయ దం వలన ఇలాంటి ఘటనలు చోటు చేసుకుంటాయని స్థానిక ప్రజలు అంటున్నారు ఈ ఘటనలో వాహన తోడుకునికి సహా యక నీకు ఎలాంటి గాయాలు కాలేదు అనంతరం టక్టర్ వాహా నం సహాయంతో మరక వాహనంకి రేకులు ఐరన్ తరలించారు.

ఉచిత విధానాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పుత్తా

విశాలాంధ్ర – కమలాపురం : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఉచిత ఇసుక విధానాన్ని కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి ఇసుక నిలువ కేంద్రాన్ని ప్రారంభం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు నిజవర్గ కేంద్ర పరిధిలోని వీఎన్ పల్లె మండలం కేంద్రంలో గల అనిమల పంచాయతీ ఎర్రబల్లి సమీపంలో నూతన ఇసుక నిలువ కేంద్రాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద మధ్యతరగతి కుటుంబాలు సొంతింటి కలను నిజం చేసుకునేందుకు ఇసుక అధిక ధర గత ప్రభుత్వంలో ఉండడంతో పేద మధ్యతరగతి కుటుంబాలు సొంతింటి కలను నెరవేర్చుకోలేకపోయారని తెలుగుదేశం ప్రభుత్వం లో ఉచిత ఇసుక విధానం అమలు చేస్తుందన్నారు అంతకుముందే శ్రీ సంగమేశ్వర ఆలయంలోని మల్లేశ్వర స్వామిని ఎమ్మెల్యే దర్శించుకున్నారు.

కార్యకర్తల రుణం తీర్చుకుంటా

విశాలాంధ్ర – రైల్వేకోడూరు : సార్వత్రిక ఎన్నికలలో కూటమి అభ్యర్థి అరవ శ్రీధర్ విజయం కోసం కష్టపడ్డ కార్యకర్తలను మరచిపోను రుణం తీర్చు కుంటానని తెలుగుదేశం పార్టీ నియోజ కవర్గ ఇన్చార్జి ముక్కా రూపానందరెడ్డి పేర్కొన్నారు. తిరుమల శెట్టిపల్లి గ్రామ ప్రజల ఆహ్వానం మేరకు రూపానం దరెడ్డి గురు వారం తిరుమల శెట్టిపల్లి కి వెళ్లి గంగమ్మ తల్లికి భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేసి మొక్కుబడి తీర్చుకు న్నారు. రూపానంద రెడ్డి వాహనం నుంచి దిగగానే తిరుమల శెట్టిపల్లి గ్రామ ప్రజలు పూల మానువేసి ఘనంగా సత్కరించారు.రూపానంద రెడ్డి కార్యకర్తలను నాయ కులను అభిమానులను శ్రేయోభిలా షులను ఆప్యా యంగా పలకరించారు. ఈ సందర్భంగా రూపానంద రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నా రా చంద్రబాబు నాయు డు, ఉప ముఖ్య మంత్రి కొణెదల పవన్ కళ్యాణ్ అభి వృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టార న్నారు. తిరుమలశెట్టిపల్లి ఏరియాను అన్ని విధాల అభివృద్ధి చేస్తానన్నారు. అభి వృద్ధిలో వెనుకబడిపోయిన రైల్వే కోడూరు ను మోడల్ రైల్వేకోడూరు నియోజక వర్గంగా తీర్చిదిద్దుతా న్నారు. అందరికీ అందుబాటులో ఉంటా ను, ఎప్పుడైనా వచ్చి కలవవచ్చు న్నారు. సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తా నన్నారు. తాతంశెట్టి నాగేంద్ర, కట్టా గుండయ్య నాయుడు, బత్తిన వేణుగోపాల్ రెడ్డి, పంతగాని నరసింహ ప్రసాద్, కారు మంచి సంయుక్త, జోగినేని మణి, అంకిశెట్టి మణి,తళ్లెం వెంకట రమణారెడ్డి, పగడాలచంద్రశేఖర్, పాల్గొన్నారు.

.. ప్రత్యేక దృష్టి సారించాలి

(మొదటి పేజీ తరువాయి) సకాలం లో విధులకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజారోగ్య భద్రతపై నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై శాఖాపరమైన చర్యలు, సస్పెన్షన్ వేటు తప్పదని హెచ్చరించారు. ఏఎన్ఎం, ఆశ, సిబ్బందితో ప్రతివారం సమావేశం ఏర్పాటు చేసుకొని ఆరోగ్య కేంద్రాల పరిధిలో చేపట్టాల్సిన చర్యలపై తగు సూచనలు చేయాలని వైద్యాధికారులకు సూచించారు. అన్ని ఆరోగ్య కేంద్రాల్లో మందుల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని రకాల సీజనల్ డ్రగ్స్ ను అందుబాటులో ఉంచాలన్నారు. ఆరోగ్య కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వచ్చిన రోగులతో ఆప్యాయంగా పలకరించి వైద్య సేవలు అందించాలని అన్నారు. ఈవోపిఆర్డీ, మున్సిపల్ కమిషనర్లు వారి పరిధిలోని అన్ని రకాల మంచినీటి పథకాల నిర్వహణలో క్రమం తప్పకుండా క్లోరినేషన్ చేయించేలా చర్యలను చేపట్టాలి. జిల్లాలో ప్రతి శుక్రవారాన్ని డ్రైడేని పాటించాలన్నారు. షెడ్యూలు ప్రకారం చేపట్టిన చర్యలను బోర్డుపై నమోదు చేయాలని సూచించారు. ప్రతి ఆర్డబ్ల్యూఎస్. శాఖ పరిధిలో సూక్ష్మజీవ కలుషితాల నిర్ధారణ కోసం పరీక్షలు నిర్వహించాలన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజలు వేడి నీటిని తాగడం, స్వీయ పరిశుభ్రతను పాటించడంపై అవగాహన, విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు. జిల్లాలో ఎక్కడ డయేరియా సంబంధిత మరణాలు సంభవించడానికి ఆస్కారం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎక్కడైనా బయోలాజికల్ కాంటామినేషన్ తో మరణాలు సంభవిస్తే.. సంబంధిత పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లపై సస్పెన్షన్ వేటు తప్పదన్నారు. ముఖ్యంగా అన్ని సంక్షేమ శాఖల అధికారులు సంబం ధిత హాస్టళ్లలో, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలలో మంచినీటి సదుపాయాలు, వాటర్ ట్యాంకుల పారిశు ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ముఖ్యంగా వంట మనుషులకు వంట నిర్వహణలో ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చి.. భోజన శాలలను శుచిగా శుభ్రంగా ఉంచుకునేలా చర్యలు చేపట్టాలన్నారు.

హాస్టళ్లలో విధిగా పారిశుద్ధ్య చర్యలను చేపట్టాలన్నారు. ఎక్కడా కూడా నీటి కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పాఠశాలల పరిధిలోని వాటర్ ట్యాంకులూ, కుళాయిలు, మధ్యాహ్న భోజన నిర్వహణ చర్యలను పరిశీలించాలన్నారు. తరచూ నీటి ట్యాంకులని శుభ్రం చేయాలన్నారు. వైద్యాధికారులు ఆయా మండలాల్లో ఆరోగ్య పరిరక్షణ, జాగ్రత్తలు పట్ల ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. ప్రతి ఆరోగ్య కేంద్రంలో కూడా తప్పకుండా రాపిడ్ టెస్టింగ్ కిట్స్ అందుబాటులో ఉంచాలన్నారు. అలాగే ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, ఇంజనీరింగ్ సిబ్బంది ప్రతి గ్రామంలో అన్ని గృహాలలో కుళాయి నీటి సదుపాయం నిర్వహణ పనులను పరిశీలించి.. రాండంగా నీటి పరీక్షించాలన్నారు. ఎక్కడా కూడా పారిశుద్ధ్య లోపం కనిపించకుండా చర్యలను తీసుకోవాలన్నారు.

క్షయ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

విశాలాంధ్ర-రాయచోటి రూరల్ : అన్నమయ్య జిల్లా బిసిజి టీకా సురక్షితమని, లబ్ధి దారులకు అడల్ట్ బిసిజి వ్యాక్సిన్ పై సంపూర్ణ అవగాహన కల్పించిన తర్వాత టీకాలు వేయడం తో క్షయ రహిత సమాజాన్ని నిర్మిద్దామని రాష్ట్ర టిబి సెల్ ఏపిఒ బి.రవీంద్ర కుమార్ ఆరోగ్య సిబ్బందికి సూచించారు.గురువారం ఉదయం శిబ్యాల గ్రామ పంచాయతీ పరిధిలోని తోగటపల్లె (చెర్లోవాండపల్లె) (ముష్టిమేకలపల్లె) నందు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖలో అంతర్భాగమైన టిబి సెల్ ఆధ్వర్యంలో భారీగా జరుగుతున్న అడల్ట్ బిసిజి వ్యాక్సినేషన్ కార్యక్రమంలో రాష్ట్ర టిబి సెల్ ఏపిఒ బి.రవీంద్ర కుమార్ తోపాటు అన్నమయ్య జిల్లా అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ డాక్టర్ శైలజ పాల్గొని కార్యక్రమాన్ని పరిశీలించి పర్యవేక్షించారు. ఈసందర్భంగా బి.రవీంద్ర కుమార్ మాట్లాడుతూ టిబి ముక్త్ భారత్ కార్యక్రమంలో మనమంతా భాగస్వామ్యం అయి క్షయ వ్యాధి లేని భారతదేశ నిర్మాణంలో పాల్గొన్నాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బిసిజి టీకా సురక్షితం అని, ఎటువంటి అపోహాలు పెట్టుకోవద్దని, ప్రతి ఒక్కరూ తప్పకుండా టిబి టీకా వేయించుకుని క్షయ వ్యాధి నుండి విముక్తి పొందాలని ఆయన పేర్కొన్నారు. క్షయ వ్యాధి నిర్మూలనలో భాగంగా వయోజనులకు బిసిజీ టీకా కార్యక్రమం ప్రతి గురువారం అన్ని సబ్ సెంటర్లలోనూ, విలేజ్ క్లీనిక్లలో వేస్తారని ఆయన తెలిపారు. ఈ టీకా పైన ఎటువంటి అపోహాలు, అనుమానాలు అవసరం లేదన్నారు. బిసిజీ టీకా (ముద్ర సూది) బిడ్డ పుట్టినప్పుడు ఈ టీకా వేయడం జరుగుతుందని, ఈ టీకా కొన్ని సంవత్సరాలు మాత్రమే క్షయ వ్యాధినుండి రక్షణ కల్పిస్తుందన్నారు. మళ్ళీ వ్యాధి సోకే అవకాశం వున్నా వారిని మొదటగా గుర్తించి వారికి టీకా ఇవ్వడం జరుగు తుందన్నారు. ఈ లక్షణా లు ఉన్న వారు బిసిజీ టీకాలు వేయించుకోవాలనీ, ఈ లక్షణాలు ఉన్న ప్రతి ఒక్కరు బిసిజీ టీకాలు వేయించు కోవాలని ఆయన తెలిపారు. గడిచిన 5 సంవత్సరాలలో టిబి వచ్చి తగ్గి పోయిన వాళ్ళు తప్పకుండా టీకాలు వేయించు కోవాలన్నారు. అదే విధంగా 18 సంవత్స రాలు నిండిన వారు, పొగతాగేవారు, షుగర్ వ్యాధిగ్ర స్తులు శరీర ద్రవ్యరాశి సూచిక సంఖ్య18 కన్న తక్కువ ఉన్న వారు, టిబి రోగులతో సన్నిహితంగా ఉండేవారు ఈ బిసిజీ టీకాను తప్పకుండా వేయించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టిబి సూపర్వైజర్ నగేష్, ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి, యం.యల్.హెచ్.పి శిరీష, ఏయన్యంలు వి.నరస్వతి, యం.అంజనమ్మ, ఆశా కార్యకర్తలు జ్యోతి, రెడ్డెమ్మ ,శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

జూలై 29,30,31 జరగబోవు రాష్ట్ర స్థాయి రైతు సమ్మేళనాన్ని

జయప్రదం చేయండి

రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏ. రామానాయుడు.

విశాలాంధ్ర –మదనపల్లి :జూలై 29,30,31 తేదీన జరగబోవు రాష్ట్రస్థాయి రైతు సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని నేడు ఏపి రైతు సంఘం ఆధ్వర్యంలో స్థానిక మార్కెట్ నందు కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏపీ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ రామానాయుడు మాట్లాడుతూ ఈ నెల 29,39,31 తేదిలలో మదనపల్లి పట్టణంలో రాష్ట్రస్థాయి సమ్మేళనం నిర్వహించడం జరుగుతుంది. ఈ సమావేశాలలో రాష్ట్రవ్యాప్తంగా రైతన్న ఎదుర్కొన్న టువంటి సమస్యల పైన సుదీర్ఘంగా చర్చించి నిర్ణయాలు తీసుకోబోతున్నమని అన్నారు. వ్యవసయ సంక్షోభానికి మూలకారణాలను విశ్లేషించి రైతులను ఋణగ్రస్తులు కాకుండా కాపాడాలని,ఉచిత విద్యుత్కు మంగళం పాడే విద్యుత్ బిల్లును రద్దు చేయాలని,రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధరలు ప్రకటించాలని,కౌలు రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలని రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న నీటి ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. సిపిఐ జిల్లా కార్యదర్శి పిఎల్ నరసింహులు మాట్లాడుతూ మదనపల్లి ప్రతంలో టమోట ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేయాలని,పాడి పరిశ్రమలు ఏర్పాటు చేయాలని, హంద్రీనీవా ప్రాజెక్టు పూర్తి చేసి రైతులకు వ్యవసాయానికి నీరు అందించాలని,మదనపల్లి ప్రాంతాన్ని హార్టికల్చర్ హబ్ గా అభిరుద్ధి చేయాలని డిమాండ్ చేశారు. ఏపి రైతు సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి కార్యదర్శి వంగిమళ్ళ రంగారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో వర్షాధారిత పంటలు పైన రైతాంగం ఎక్కువ ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారని,గత మూడు సంవత్సరాలుగా అతివృష్టి అనావృష్టి వల్ల రైతాంగం నష్టపోయిన పంటకు నష్టపరిహారం చెల్లించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు టి కృష్ణప్ప,సాంబ శివ,సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి కె మురళి, రెడ్డి,రవి,రెడ్డెప్ప తదితరులు పాల్గొన్నారు.

డాక్యుమెంట్ పోయినది

కడపజిల్లా వీరపునాయునిపల్లి మండలం వీరపునాయుని పల్లి గ్రామానికి చెందిన **నర్రెడ్డి శ్యామల**, భర్త లేట్ **ఎస్. గోవిందరెడ్డి** మా భర్తకు సంబంధించి డాక్యుమెంట్ నెంబరు24819 పిపిఓ మా గ్రామం నుండి కమలాపురం ఉప ఖజానా కార్యాలయం పని మీద వెళ్తూ ఉండగా పట్టణంలోని మూడు రోడ్ల కూడలిలో మా డాక్యుమెంట్ పోయినది. ఎవరికైనా దొరికితే నా సెల్ నెంబర్ **8555010243** ను సంప్రదించగలరు.

ప్రభుత్వ పాఠశాలపేతనిఖీ చేసిన జనసేన నేతలు

మధ్యాహ్నం భోజనంపై ప్రధానోపాధ్యాయుని నిలదీత

విశాలాంధ్ర - బద్వేలు : బద్వేల్ మున్సిపాలిటీలోని జడ్పీహెచ్ స్కూల్ ను సందర్శించారు. ఈ స్కూల్లో 1600 పైచిలుకు విద్యార్థులు చదువు తున్నారు కానీ ఇక్కడ భోజనానికి మేనునే ఫాలో అవ్వడం లేదు. దానికి సంబంధించి ప్రధాన ఉపాధ్యాయుని అడగగా సంబంధం లేని విషయాలు కథలు చెబుతున్నారు ఇది పద్ధతి కాదు స్కూల్ పిల్లలనుకు మెనును ఫాలో అయ్యి భోజనం పెట్టవలసిందిగా తెలియజేశారు. అలానే ఈ స్కూలుకు 35 క్లాసులు రూములు కావాలి కానీ కేవలం 25 రూములు ఉండడం వలన స్కూల్లో పిల్లలందరూ చెట్ల కింద కూర్చొని చదువుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది ఇంతమంది స్టూడెంట్స్ ఉండగా వాళ్లకు తగిన టీచర్లు అందుబాటులో లేకపోవడం వలన సరైన చదువు కూడా ఇవ్వలేకపోతున్నారు దానికి కారణం ఇంగ్లీష్ టీచర్లు ముగ్గురు తక్కువ ఉన్నారు అలానే బయాలజీ సంబంధించి 1 టీచర్ తక్కువ ఉన్నారు అలానే జువాలజీ సంబంధించి ఒక టీచర్ తక్కువ ఉన్నారు. ఇవి అన్ని మా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లి అక్కడి నుంచి విద్యాశాఖ మంత్రి లోకేష్ దృష్టికి తీసుకెళ్లి ఈ స్కూలు బలంగా అభివృద్ధి చేస్తామని బద్వేల్ నియోజకవర్గం సమన్వయకర్త బసవి రమేష్ మీడియా సమావేశంలో తెలియజేశారు ఈ కార్యక్రమంలో బద్వేల్ నియోజకవర్గ నాయకులు నందకిషోర్ బద్వేల్ మండల నాయకులు తరుణ్ వెంకటేశ్వర్లు సాయి గోపురం మండల నాయకులు శ్రీకాంత్ రెడ్డి బాల చెన్నయ్య సురేంద్ర రాయల్ జన సేన కార్యకర్తలు పాల్గొన్నారు.

సిహెచ్‌సిలో మౌలిక వసతులకు సహకరించండి

మంత్రి సత్య కుమార్ యాదవ్‌ను కోరిన బిజెపి అధ్యక్షుడు గాడి భాస్కర్

విశాలాంధ్ర-చెన్నూరు : చెన్నూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో మౌలిక వసతుల కల్పనకు సహకరించాలని మంత్రి సత్య కుమార్ యాదవ్‌ను చెన్నూరు బిజెపి మండల అధ్యక్షుడు గాడి భాస్కర్ కోరారు. గురువారం విజయవాడలో మంత్రి సత్య కుమార్ ను కలిసి ఆయనకు వినతిపత్రం రూపంలో సామాజిక ఆరోగ్య కేంద్రం గురించి ప్రజలు పడుతున్న ఇబ్బందుల గురించి వినతి పత్రం అందించారు. అనంతరం విలేకరులతో గాడి భాస్కర్ మాట్లాడుతూ సామాజిక ఆరోగ్య కేంద్రంలో భవనం నిర్మిస్తున్నారని ఆ నిర్మాణాన్ని త్వరగా పూర్తిచేసి ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని ఆయన తెలిపారు. బిల్డింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని అలాగే అందులో పేర్కొని ఉన్న సమస్యలను పరిష్కరించాలని మంత్రి సత్య కుమార్ యాదవ్ ను కోరానని అందుకు ఆయన సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడతారని తెలిపారు.

భూ కబ్జాదారులకు తొత్తుగా మారిన విఆర్‌ఓను సస్పెండ్ చేయాలి :సీపీఐ

విశాలాంధ్ర -బద్వేలు : బద్వేల్ ఎమ్మార్వోకి సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వి వీరశేఖర్ మాట్లాడుతూ బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని కబ్జాకు గురైన సి కొత్తపల్లి పొలంలో ఒకటో సర్వే నెంబర్ నుండి 90వ సర్వే నెంబరు వరకు ఉన్న వందలాది ఎకరాల భూములు కబ్జాకు గురి అయ్యాయని దీనికి ప్రధానంగా సి కొత్తపల్లి పొలం వీఆర్వో జగదీశ్వర్ రెడ్డి తన చేతివాటాన్ని ప్రదర్శిస్తూ ఎక్కడైతే ప్రభుత్వ భూములు ఉన్నాయో వాటిని గుర్తించి కబ్జాదారుల నుండి లక్షలాది రూపాయలు సొమ్ము చేసుకుంటూ వారికి అంటగట్టడంలో ప్రధాన పాత్ర పోషిస్తున్నాడని దానికి బద్వేలు ఎమ్మార్వో సహకరిస్తున్నాడని అన్నారు నామ్కే వాస్తుగా ప్రభుత్వ బోర్డులు ఏర్పాటు చేసినప్పటికీ ఏర్పాటు చేసిన మరుక్షణం ఆ బోర్డులు మాయమైన కూడా వారి పైన ఎలాంటి చర్యలు తీసుకోలేదని దాని వెనక కబ్జాదారుల నుండి ఎంత చేతులు మారాయో అర్థమవుతుందని. బద్వేల్ గోపవరం మధ్యలో ఉన్నటువంటి కోట్లాది రూపాయలు విలువైన ప్రభుత్వ స్థలాలు ఆక్రమించి సొమ్ము చేసుకుంటుంటే రెవెన్యూ యంత్రాంగం చోద్యం చూస్తూ సహరిస్తుందని ఎమ్మార్వో ఆఫీసు ముందరే ఉన్నటువంటి ప్రభుత్వ స్థలాలను కాపాడలేని దయనీయస్థితిలో రెవెన్యూ వ్యవస్థ కొనసాగుతుందని అన్నారు అదే ప్రభుత్వ స్థలంలో పేదవారు రెండు సెంట్లు స్థలంలో గుడిసెలు వేసుకుంటే హుటాహుటిన గోపవరం. బద్వేల్ ఎమ్మార్వో పేదలు ఖాళీ చేయాలని వారి పైన ఉక్కు పాదం మోపడం చర్యలకు పాల్పడడం అదే చర్యలు భూకబ్జాదారుల పైన ఎందుకు తీసుకోవడం లేదని ఆ చర్యలు భూకబ్జాదారులకు వర్తించవ అని అన్నారు అవినీతికి పాల్పడుతున్న విఆర్ఓ జగదీశ్వర్ రెడ్డిని సస్పెండ్ చేయాలి భూకబ్జాదాలకు సహకరిస్తున్న బద్వేల్ గోపారం ఎమ్మార్వోల మీద ఉన్నతాధికారులు విచారణ చేసి చర్యలు తీసుకోవాలని కబ్జాకు గురైనటువంటి ప్రభుత్వ స్థలాలను ఆర్డిఓ స్పందించి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని కాదు కూడదు అంటే భారత కమ్యూనిస్టు పార్టీ సీపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకుపోరాటాలకు సిద్ధమవుతుందని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి పి బాలు పట్టణ నాయకులు రమణ. ఓబులపతి.మోహనరెడ్డి. రామ సుబ్బారెడ్డి. గౌరీ. శ్రావణి. నాగజ్యోతి. మధు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

బడి ఈడు పిల్లలు ప్రతి ఒక్కరూ బడికి వెళ్లాలి

మండల విద్యాశాఖ అధికారి చింతకాయల చౌదయ్య

విశాలాంధ్ర - జమ్మలమడుగు : బడి ఈడు పిల్లలందరూ ప్రతి ఒక్కరు బడికి వెళ్లి ఉత్తమ విద్యాబుద్ధులు నేర్చుకోవాలని పెద్ద ముడియం మండల విద్యాశాఖ అధికారి చింతకాయల చౌదయ్య పేర్కొన్నారు మండల పరిధిలోని భీమగుండం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పట్నం తిరుపాలు మరియు వివిధ ఉపాధ్యాయులతో కలిసి గ్రామంలోని పురవీధుల్లో బడికి పోదాం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యకు సంబంధించిన వివిధ రకాల స్లొగన్స్ తో విద్యార్థులు ప్లకార్డులు తీసుకొని గ్రామంలో ర్యాలీగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారి చౌడయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజనం, ఉచితంగా యూనిఫారం, టై, బూట్లు తదితర వస్తువులు అందించడంతోపాటు విద్యార్థులకు నాణ్యమైన విద్యాబుద్ధులు నేర్పిస్తారని తెలిపారు. 5 సంవత్సరాల పూర్తయిన పిల్లలు బయట ప్రాంతాల్లో తిరగరాదని బడిలోనే ఉండాలని ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తే చిన్న పిల్లల భవిష్యత్తు బంగారుమయం అవుతుం దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటసుబ్బయ్య, రమేష్ బాబు, నాగరాజు, జాన్సన్ కుమార్, దేవదాసు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు,హోటళ్లు తనిఖీ

విశాలాంధ్ర - బద్వేలు : మునిసిపాలిటీ పరిధిలోనిఫాస్ట్ ఫుడ్ సెంటర్లో హొటల్స్ లలో నిషేధిత ఫుడ్ కలర్స్ టేస్టింగ్ సాల్ట్ కల్తీ నూనెలు వాడుతూ ప్రజల ఆరోగ్యానికి దెబ్బతినేలా చేస్తున్నారని అందిన సమాచారం మేరకుదాడులు నిర్వహించామని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యం దెబ్బతినాలా చేసే ఫుడ్ కలర్స్ గాని నూనెలు కానీ వాడిన ఆహార పదార్థాలు నిలువ ఉంచినకఠినమైన చర్యలు తీసుకుంటామని ఫాస్ట్ ఫుడ్ సెంటర్స్ హొటల్ వారిని హెచ్చరించారు.

అధికారులు తీరు మార్చుకోండి :మదనపల్లి ఎమ్మెల్యే

విశాలాంధ్ర -రామసముద్రం : అధికారులు తీరు మార్చుకోవాలని మదనపల్లి ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ భాష సూచించారు గత ప్రభు త్వ పాలన నుండి ఇంకా అధికారులు తేరుకోలేదని చెప్పారు గురువారం ఆయన రామసముద్రం మండలంలోని రెండవ సచివాలయాన్ని ఆకస్మి కంగా తనిఖీ చేశారు. సచివాలయ సిబ్బందిని ప్రజల సమస్యలు ఎంత వరకు పరిష్కరించారని అడిగి తెలుసుకున్నారు.మూగవాడి పంచాయతీ ఎం గొల్లపల్లి గ్రామంలో గంగ జాతరలో పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు చేసి అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. స్థానిక దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం ప్రజా పాలన అందిస్తుందని చెప్పారు ఎక్కడ ఎలాంటి అవి నీతికి తావు లేకుండా ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు పరిష్కరిం చేందుకు చర్యలు తీసుకుంటానని తెలిపారు ప్రజలు ఎలాంటి సమస్య ఉన్న తనను నేరుగా కలవవచ్చునన్నారు ఈకార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు కృష్ణంరాజు యాదవ్ రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు శివశంకర్ శివారెడ్డి రెడ్డప్ప రెడ్డి లోకేష్ అమరప్ప సయ్యద్ బాషా మట్లవారిపల్లి కృష్ణమూర్తి బాలాజీ ఎర్ర పల్లి ఆనంద రెడ్డి మినికి శ్రీనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

విశాలాంధ్ర - బద్వేలు : బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని సిద్ధవటం రోడ్డు ఎస్సీ హాస్టల్లో దోమల నివారణ కోసం గురువారం సబ్ యూనిట్ ఆఫీసర్ బ్రహ్మాజీ ఆధ్వర్యంలో దోమల మందును హాస్టల్ పరిధిలో పూర్తిస్థాయిలో కొట్టించి దోమల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీజన్ వ్యాధులు వ్యాపిస్తున్నాయని ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు, భోజనం చేసేటప్పుడు ముందుగా చేతులను సబ్బుతో పరిశుభ్రం చేసుకొని భోజనం చేయాలని అలాగే పరిశుభ్రతపై ప్రతి ఒక్కరు తగిన జాగ్రత్తలు తీసుకున్నప్పుడే అనారోగ్యానికి గురి కాకుండా ఉండవచ్చని విద్యార్థులకు వారు తెలిపారు, అలాగే హాస్టల్లోని విద్యార్థులకు ముందస్తుగా అన్ని రకాల మందులను అందజేశారు, ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం జయసుధ, ఆశా వర్కర్ భార్గవి, హాస్టల్ వార్డెన్ సుభాష్ చంద్రబోస్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

ఏపీ హంస తాలూకా కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర -బద్వేలు : కడప జిల్లా ఏపీ హంస జిల్లా అధ్యక్షులు రాజారత్నం, జిల్లా సెక్రటరీ చంద్రమౌళి ఆధ్వర్యంలో గురువారం బద్వేలు ఏపీ హంస కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా నరసింహ ప్రసాద్, సెక్రటరీ జాన్ విలియం, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా వెంకటసుబ్బయ్య, ట్రెజరర్‌గా రామతీర్థం, ఉపాధ్యక్షులుగా వాణిశ్రీ,సుబ్బనరసమ్మ, రమణయ్య, వెంకటసుబ్బయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ గా బుజ్జమ్మ, జాయింట్ సెక్రటరీలుగా గాయత్రి, గుర్రమ్మ, నాగేశ్వరావు, ఈశ్వరమ్మగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏపీజీఈఏ బద్వేలు తాలూకా అధ్యక్షులు హుసేనయ్య, సెక్రటరీ పుష్పరాజ్, ట్రెజరర్ బ్రహ్మాజీ, ప్రొద్దుటూర్ తాలూకా ఏపీజీఈఏ సెక్రటరీ రామచంద్రయ్య, సిద్దవటం తాలూకా ఏపీజీఈఏ ప్రెసిడెంట్ మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఏపిలో సర్పంచ్‌లకే మళ్ళీ అధికారం..?

రాజంపేట నియోజకవర్గ జనసేన నేత అతికారి కృష్ణ

విశాలాంధ్ర-సిద్ధవటం : గ్రామ పంచాయతీలకు మళ్ళీ మంచి రోజులు రానున్నాయి. సర్పంచ్‌లకు మళ్లీ అధికారాలు అప్పగించేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. అని గురువారం జనసేన పార్టీ రాజంపేట నియోజకవర్గ నాయకులు అతికారి కృష్ణ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ అధికారంలో ఉన్న ఐదేళ్లూ గ్రామ పంచాయతీ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసింది. అని సచివాలయ వ్యవస్థను తీసుకురావడంతో గ్రామ పంచాయతీలు తీవ్ర గడ్డు పరిస్థితిని ఎదుర్కొన్నాయి. పంచాయతీలకు మంజూరైన 14, 15 ఆర్థికసంఘం నిధులను వైసీపీ సర్కారు ఇతర అవసరాలకు దారి మళ్లించి దీంతో పాలక వర్గాలు ఉత్సవ విగ్రహాల్లా ఉండిపోయారు అని జనసేన పార్టీ నాయకులు కృష్ణ అన్నారు. అయితే, రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం పంచాయతీ వ్యవస్థకు మళ్లీ పూర్వవైభవం తీసుకురావాలని యోచిస్తోంది. అన్నారు సచివాలయం గ్రామ పంచాయతీలలో అనుసంధానం చేసేలా మా కుటుంబం కసరత్తు మొదలుపెట్టిందని గ్రామ సర్పంచులకు పూర్తి అధికారాలు అప్పగించాలని మా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వ్యవస్థలు పూర్తిగా మార్చే విధంగా ప్రజలకు అన్ని విధాలుగా లబ్ధి చేరే విధంగా నిర్ణయాలు తీసుకుంటున్నారని రాజంపేట నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు అతి కారి కృష్ణ అన్నారు.

సీఎన్ఆర్ డిగ్రీ కళాశాలకు ప్రైడ్ ఆఫ్ నేషన్ అవార్డు

విశాలాంధ్ర- పీలేరు :పీలేరులోని సీఎన్ఆర్ డిగ్రీ కళాశాలకు ప్రతిష్టాత్మక 'ప్రైడ్ ఆఫ్ నేషన్ అవార్డు' లభించింది. వివిధ రంగాల్లో ఉత్తమ సేవలు అందించే వ్యక్తులు, సంస్థలకు న్యూఢిల్లీకి చెందిన ఏషియా టుడే మీడియా సంస్థ 'ప్రైడ్ ఆఫ్ ఇండియా అవార్డు' అందజేస్తుంది. ఈ ఏడాది విద్యా రంగంలో ఉత్తమ సేవలు అందించినందుకుగాను సీఎన్ఆర్ డిగ్రీ కళాశాలను ఆ అవార్డు ఎంపిక చేశారు. దేశవ్యాప్తంగా ఉన్న పలు డిగ్రీ కళాశాలలు పోటీ పడిన ఈ అంశంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా నుంచి సీఎన్ఆర్ డిగ్రీ కళాశాల ఈ ఏడాదిఅవార్డును స్వంతం చేసుకుంది. బెంగళూరులో గురువారం జరిగిన అవార్డుల ప్రదానోత్సవంలో సీఎన్ ఆర్ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ చింతల విజయభాస్కర్, ప్రిన్సిపాల్ డా.లావణ్యలకు కర్ణాటక మాజీ సీఎం, ప్రస్తుత ఎంపీ జగదీష్ షెట్టర్, ప్రముఖ బాలీవుడ్ సినీనటుడు గుల్షన్ గ్రోవర్ మరియు ఎంపీ పద్మశ్రీ డాక్టర్ సి ఎన్ మంజునాథ్ అందజేశారు. ఈ సందర్భంగా వారిద్దరు మాట్లాడుతూ గత 21 ఏళ్లుగా తమను ఆదరిస్తున్న పీలేరు పరిసర ప్రాంత ప్రజలు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో కూడినవిద్యాబోధన, పరిశ్రమల అవసరాలకు తగ్గట్లుగా విద్యార్థులను తయారు చేసేందుకు వివిధ ఇంటర్న్షిప్ ప్రోగ్రాంలు, పెద్దఎత్తున క్యాంపస్ ప్లేస్మెంట్ల కారణంగా తమకు అవార్డు లభించినట్లు వారు వివరించారు. 'ప్రైడ్ ఆఫ్ ఇండియా అవార్డు' తమ పట్ల మరింత బాధ్యత పెంచిందని, భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలతో విద్యార్థులకు బంగారు భవిష్యత్తు కల్పించేందుకు కృషి చేస్తామని వారు తెలిపారు.

రూ.10 వేలు విలువైన విద్యాసామాగ్రి వితరణ

విశాలాంధ్ర- పీలేరు :పీలేరు మండలం దేవలవారిపల్లి ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు రూ. 10 వేలు విలువగల విద్యాసామాగ్రి వితరణ. పులివెందుల మండలం ఆరవ బండ్లపల్లి కి చెందిన సుధాకర్ నాయుడు తల్లి పద్మావతమ్మ జ్ఞాపకార్థం విద్యార్థులకు అందించారు. ప్లేట్లు, నోట్ బుక్స్, పలకలు, పెన్నులు, పెన్సి ల్లు ఇతర విద్యా సామాగ్రి అందించారు.ఈ కార్యక్రమంలో పీలేరు ఎంఈఓ లోకేశ్వర్ రెడ్డి, పాఠశాల హెచ్ఎం విశ్వనాథరెడ్డి, ఉపాధ్యాయుడు సురేష్ బాబు, సుధాకర్ నాయుడు, సాంబశివ నాయుడు సుబ్రహ్మణ్యం నాయుడు, పరంధామనాయుడు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

చిన్న కుటుంబం -చింత లేని కుటుంబం

విశాలాంధ్ర- పీలేరు : ప్రపంచ జనాభా దినోత్సవం ను పురస్కరిం చుకొని రేగళ్లు ప్రాథమిక కేంద్రం వైద్యాధికారి కార్తీక్ కుమార్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జూలై 11న ప్రపంచ జనాభా దినోత్సవాన్ని ఒక థీమ్ తో జరుపుకొంటున్నామని తెలిపారు..అధిక జనాభా వలన పేదరికం, నిరక్షరాస్యత, అనారోగ్యం, నిరుద్యోగ సమస్య,ముఖ్యంగా తల్లి బిడ్డ ల అనారోగ్యం, రక్త హీనత, మాతృ మరణానికి, శిశు మరణానికి కూడా దారి తీయవచ్చు, కనుక దేశ శ్రేయస్సు చూసిన, సమాజానికి, వ్యక్తి గతంగా తీసుకొన్న అరిష్ట మన్నారు.ప్రజలకు కుటుంబం నియంత్రణ పై అవగాహనా, వాటి లభ్యత పైన అవగాహనా కల్పించాలని తెలిపారు.అంతర ఇంజక్షన్, ఛాయా నోటి మాత్రలు ప్రభుత్వ ఆసుపత్రి నందు ఉచితంగా లభిస్తాయి, వీటిని దంపతులు ఉపయోగించుకొని ఆనందజీవితం గడపాలన్నారు.ఈ కార్యక్రమం లో సీ హెచ్ ఓ జయలక్ష్మి, సూపెర్వైసోర్ న్ రమాదేవి, చిన్నప్ప, ఆరోగ్య కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

టానిక్ అనుకుని యాసిడ్ తాగి వ్యక్తి మృతి

విశాలాంధ్ర-మదనపల్లి :అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తి టానిక్ అనుకుని యాసిడ్ తాగి మృతి చెందాడు. ఈ సంఘటన గురువారం ములకలచెరువు మండలంలో జరిగింది. మృతుని కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు.. వేపూరి కోటకు చెందిన వెంకటరమణ (55) గత కొన్నాళ్ల క్రితం పోర్ట్ అనే స్వచ్ఛంద సంస్థలో పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకునేవాడు. ఒక్కసారిగా ఆయాసం ఎక్కువ కావడంతో టానిక్ అనుకుని యాసిడ్ తాగేసాడు. దీంతో తీవ్ర అనారోగ్యానికి గురైన వెంకట్రమణ ను కుటుంబ సభ్యులు మదనపల్లె సర్వజన బోధన ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు చికిత్స అందించినప్పటికీ పరిస్థితి విషమించడంతో మృతి చెందాడు. మృతుడికి భార్య రమణమ్మ, కుమారుడు రోహిత్ కుమార్, కుమార్తె పావని ఉన్నారు. ఇంటి పెద్ద అకాల మరణం చెందడంతో ఉంటానికి వీధిన వదాల్సి వచ్చింది. దీంతో ప్రభుత్వమే కుటుంబాన్ని ఆదుకోవాలని బంధువులు, గ్రామస్తులు కోరుతున్నారు.

ఘనంగా ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ 73వ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర-మదనపల్లి :ఆర్టీసీలో పనిచేస్తున్న ఉద్యోగుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని ఉద్యోగులకు పనిభారం తగ్గించాలని డిమాండ్ చేశారు.ఏపీ పిటిడి ఎంప్లాయిస్ యూనియన్ 73వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మదనపల్లి ఆర్టీసీ 1, 2 జెండా ఆవిష్కరణ చేసి అనంతరం ఆవిర్భావ దినోత్సవ సభ ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ని.ఏ బాబు మాట్లాడుతూ సంస్థలో పనిచేస్తున్న సిబ్బంది రకరకాల ఒత్తిళ్లకు గురవుతూ అనారోగ్యం పాలవుతున్నారని వారికి పని ఒత్తిడి తగ్గించాలని, మహిళా కండక్టర్లు రాత్రి సమయాల్లో డ్యూటీలు చేస్తూ అనేక ఇబ్బందులు గురవుతున్నారని వారికి డిపోలలో ప్రత్యేకమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రజలకు రవాణా సౌకర్యం కల్పించడంలో ఆర్టీసీ ముందంజలో ఉందని దానికి తగ్గట్లు ఏర్పాట్లు కూడా చేయాలన్నారు. ఇతర ఉద్యోగస్తుల కంటే ఆర్టీసీ లో పనిచేస్తున్న కార్మికుల యొక్క పని పరిస్థితులు పని వేళలు వేరుగా ఉంటాయన్న విషయాన్ని యాజమాన్యం గుర్తుపెట్టుకోవాలన్నారు. అనారోగ్య సమస్యలతో పాటు రోడ్డు ప్రమాదాలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న ఆర్టీసీ సిబ్బం దిని ఈ హెచ్ ఎస్ నుంచి మినహా యించి పూర్వం లాగానే అన్లిమిటెడ్ రిఫరల్ వైద్యాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్య దర్శి కృష్ణప్ప ఏఐటీయూసీ మదనపల్లి నియోజకవర్గ సహాయ కార్యదర్శి ముభారక్, ఏఐటీయూసీ మదనపల్లి పట్టణ కార్యదర్శి తిరుమల, ఆర్టీసీ యూనియన్ అధ్యక్షులు పూల శ్రీనివాసులు సెక్రెటరీ హుస్సేన్ గ్యారేజ్ సెక్రెటరీ అంజాద్ హుస్సేన్ ఏపీ జెఏసి మహిళా విభాగంలో చంద్రకళ సుగుణ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

అమ్మ నాన్నల ముఖాల్లో విషాదం నింపకండి

విశాలాంధ్ర-మదనపల్లి : మైనర్ విద్యార్థులు మద్యం సేవించి వాహనాలను నడిపి ప్రమాదాలను కొనితెచ్చుకొని అమ్మ నాన్నల ముఖాల్లో విషాదం నింపవద్దని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శివలింగయ్య విద్యార్థులను కోరారు.జాగ్రత్తలు పాటించి రోడ్డు ప్రమాదాలను అరికట్టాలన్నారు.. గురువారం పట్టణంలోని శ్రీ చైతన్య జూనియర్ కాలేజ్ నందు విద్యార్థులకు రోడ్డు ప్రమాదాలను అరికట్టడంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మోటారు వెహికల్ ఇన్స్పెక్టర్ శివలింగయ్య హాజరయ్యారు.. ఆయనకు కళాశాల యాజమాన్యం పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు.. ఈ సందర్భంగా శివలింగయ్య విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మైనర్ బాల బాలికలు డ్రైవింగ్ చేయరాదని హెచ్చరించారు.. ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్స్ పొందాలని పిలుపునిచ్చారు.సెల్ఫోన్ డ్రైవింగ్ అసలు చేయకూడదన్నారు.హెల్మెట్ లేకుండా డ్రైవింగ్ చేయడంవల్ల పొరపాటున రోడ్డు ప్రమాదం సంభవిస్తే ప్రాణాలను కోల్పోయే ప్రమాదం పొంచి ఉందన్నారు.అందువల్ల హెల్మెంట్ ధరించాలని సూచించారు.తద్వారా మరణించిన వారి కుటుంబాల్లో విషాదం నెలకొంటుందన్నారు. వారి తల్లిదండ్రులు దుఃఖములో మునిగిపోతారన్నారు.. తాను కూడా మదనపల్లి ప్రాంతానికి చెందిన వ్యక్తినేనన్నారు. ఈ ప్రాంత ప్రజలు బాగుండాలనే ఆకాంక్ష తనలో ఉందని విద్యార్థులకు తెలిపారు.ఈనెల 1వ తారీకు నుండి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొత్త చట్టాలను తీసుకొచ్చాయి. ఆ చట్టాల ద్వారా ఎవరైనా కేసులో ఇరుక్కుంటే బయటపడడం చాలా కష్టమని హెచ్చరించారు..

మిట్స్ కళాశాలలో ఫైనాన్షియల్ మోడలింగ్ పై అవగాహన

విశాలాంధ్ర-మదనపల్లె :మదనపల్లె సమీపం లో గల మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్ మేనేజ్మెంట్ స్టడీస్ విభాగం వారు "ఫైనాన్షియల్ మోడలింగ్" పై గెస్ట్ లెక్చర్ ను నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మరియు రిసోర్స్ పర్సన్ గా డాక్టర్ ఐరాల లోకనాథ రెడ్డి, అసోసియేట్ ప్రొఫెసర్, యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఫైనాన్షియల్ మోడలింగ్ ముఖ్యంగా ఒక కంపెనీ ఆర్థిక దృశ్యాన్ని నిర్మించడానికి వ్యాపార కార్యకలాపాల అంశాలను విశ్లేషించడంలో ముఖ్య ప్రాధాన్యతను కలిగి ఉన్నదని ఆయన అన్నారు. ఒక వ్యాపారం ఆర్థిక స్థితి పోర్ట్ఫోలియో పనితీరు సంక్షిప్త సంగ్రహణను సూచించడములో సహాయపడుతుందని ఆయన అన్నారు. ఆర్థిక నష్టాలను తట్టుకోగల, ఆదాయం లేదా సంపదపై ప్రభావం చూపే ఊహించని సంఘటనల నుంచి తిరిగి పుంజుకునే సామర్థ్యాన్ని ఆర్థిక స్థితిస్థాపకత అంటారని, మంచి ఆర్థిక పద్ధతులు, నిరంతర నిబద్ధతతో ఇది సాధ్యమవుతుంది అని అన్నారు. ఫైనాన్షియల్ రిసైలెన్స్ పొందడానికి అవసరమైన సూచనలను విద్యార్థులకు ఆయన వివరించడం జరిగింది. సేవింగ్స్, ఇన్వెస్ట్మెంట్స్, డెట్ మేనేజ్మెంట్ పై దృష్టి కేంద్రీకరించడం వల్ల వ్యక్తులు బలమైన ఆర్థిక పునాదిని ఏర్పాటు చేసుకోవచ్చు అని, ద్రవ్యోల్బణం, పెరుగుతున్న వడ్డీ రేట్లు, గృహ ఖర్చులు వంటి సవాళ్లు కొనసాగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో ఆర్థిక స్థితిస్థాపకత ప్రతి ఒక్కరికీ కీలకంగా మారింది అని ఆయన అన్నారు. విద్యార్థులు వీటి పై అవగాహన పెంచుకోవాలని ఆయన అన్నారు. కార్యక్రమం లో విభాగాధిపతి డాక్టర్ గీతాదేవి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సమస్యలపై ఎస్టియు రాజీలేని పోరాటం

విశాలాంధ్ర-రామసముద్రం :ఉపాధ్యాయ సమస్యలపై ఎస్టి యు రాజీలేని పోరాటం చేస్తుందని మండల ఎస్టియు నాయకులు తెలిపారు గురువారం రామసముద్రం మండలంలో ఎస్టియు సభ్యత్వ నమోదు కార్యక్రమం విస్తృతంగా చేపట్టారు ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ఎక్కడ ఉపాధ్యాయ సమస్యలున్నా ఎస్ టి యు నాయకులు ముందు ఉంటారని తెలిపారు కార్యక్రమంలో మురళి అయూబ్ రమాదేవి శంకర్ మనోహర్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూముల ఆక్రమణపై వివరణాత్మక విచారణ చేపట్టండి

విశాలాంధ్ర-పీలేరు:పీలేరు నియోజకవర్గం,పీలేరు మండలంలో ప్రభుత్వ భూముల ఆక్రమణలపై వివరణాత్మక విచారణ నిర్వహించాలని మాలమహానాడు మండల ఉపాధ్యక్షులు బద్దె భానుప్రకాష్ ఆధ్వర్యంలో స్థానిక పీలేరు మండల తహశీల్దార్ కె.మహబూబ్ బాషా కు వినతిపత్రం సమర్పించారు ఈ సందర్భంగా మాలమహానాడు రాయలసీమ జిల్లాల కార్యదర్శి నగరిమడుగు సుభాష్,జిల్లా ఉపాధ్యక్షులు జెట్టి మల్లికార్జున సంయుక్తంగా మాట్లాడుతూ పీలేరు అసెంబ్లీ నియోజకవర్గం పీలేరు మండల పరిధిలో గత ప్రభుత్వంలో గడచిన ఐదేళ్లలో (2019 – 2024) గ్రామ/మండల స్థాయి నాయకులు సుమారు 500 కోట్ల ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్నారని అర్హులైన వారి డీకేటి పట్టాలు కొన్ని రద్దయ్యాయని రెవెన్యూ అధికారులు అనర్హులకు బదిలీ చేశారని గత ప్రభుత్వంలో ఐదు సంవత్సరాలుగా ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూములు డీకేటి భూముల్లో ప్లాట్లు వేసిన భూములను అదేవిధంగా అసైన్డ్ మెంట్ భూముల ఎంపికలో భారీ అవినీతి జరిగి ప్రభుత్వ ప్రజా అవసరాలకు పనికివచ్చే కోట్లాది రూపాయల విలువ చేసే భూములను వెంటనే ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలన్నారు. అలాగే ప్రజల భూములను కూడా అన్యాయంగా ఆక్రమించుకున్నారని మండిపడ్డారు ఈ నేపథ్యంలో పీలేరు మండలంలోని గూడరేవుపల్లి పంచాయతీ సర్వే నెంబర్: 200/3లో 0.53సెంట్లు 769/2లో 5 ఎకరాలు,ప్రభుత్వ భూమి ఆక్రమణ, మొదు దొడ్డిపల్లి పంచాయతీ సర్వే నెంబర్ 468,69,లో 2 ఎకరాల ప్రభుత్వ భూమిని ప్లాట్లు వేసి అమ్మడం ఎర్రగుంటపల్లి పంచాయతీ సర్వే నెంబర్:743/1ఎ లో 0.84సెంట్లు, 743/బి -1లో 2.25 ఎకరాలు, 743/బి -2లో 1.1ఎకరాలు, 708/3లో 2.32 ఎకరాలు,743/ఎ-2లో 3.90 ఎకరాల, భూమి ఇలా పలు పంచాయతీలలో ఉన్న భూములు అన్ని గత అధికారులైన తహసీల్దార్ లు, వి.ఆర్.ఓ, లు, ఆర్.ఐ.లు,సర్వేయర్లు,దబ్బులకు కక్కుర్తి పడి గత ప్రభుత్వానికి తొత్తులుగా మారి ప్రజల కడుపు కొట్టి రాజకీయ బడా నాయకులకు కట్టబెట్టారని అటువంటి వారిపై వెంటనే జిల్లా అధికారులు స్పందించి వారిపై క్రిమినల్ కేసులు పెట్టి నిరుపేద అయినటువంటి ఎస్సీ ఎస్టీ మిగతా కులాల వరకు దోచుకున్న భూములలో పట్టాలు ఇవ్వాలని మాల మహానాడు కమిటీ తరఫున డిమాండ్ చేశారు పై దృష్ట్యా పీలేరు అసెంబ్లీ నియోజక వర్గం పీలేరు మండల పరిధిలోని ప్రభుత్వ భూములపై తక్షణమే సమగ్ర విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని అనధికారంగా ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూములను ప్రభుత్వానికి అప్పగించాలని కోరుతూ అనర్హులకు జారీ చేసిన డీకేటి పట్టాలను రద్దుచేసి అర్హులైన లబ్ధిదారులకు అందజేయాలని విచారణను వేగవంతం చేయాలని కోరారు కార్యక్రమంలో మాలమహానాడు సీనియర్ నాయకులు కె.గట్టప్ప,మాలమహానాడు పీలేరు నియోజకవర్గ ఉపాధ్యక్షులు మల్లేపల్లి రామచంద్ర,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్ కుమార్, మండల సహాయ కార్యదర్శులు దప్పేపల్లి ఆనంద్,గుండ్లూరి నాగేంద్రబాబు, తదితరులు పాల్గొన్నారు.

పద్మ ప్రతిభ పురస్కారం అందుకున్న బిపి రాజు

విశాలాంధ్ర -మదనపల్లి :మదనపల్లె పట్టణం స్థానిక అమ్మ చెరువు మిట్ట నందు ఉన్న పావని చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు బిపి రాజుకు పద్మ ప్రతిభ అవార్డు దక్కింది. ప్రొద్దుటూరు కు చెందిన మనం ఫౌండేషన్ గురువారం తెలంగాణ రాష్ట్రం కోటి నందు తమ సంస్థ ఎనిమిదో వార్షికోత్సవం సందర్భంగా ప్రతిభ పురస్కారాలను ప్రధానం చేసింది. మదనపల్లె కు చెందిన పావని చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు బిపి రాజు చేపట్టిన సేవ కార్యక్రమాలను గుర్తించిన మనం ఫౌండేషన్ వార్షికోత్సవానికి ఆహ్వానించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సినీ హీరో సుమన్ చేతుల మీదుగా బీపీ రాజుకు పద్మ ప్రతిభ అవార్డును బహూకరించింది. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ తమకు ఈ పురస్కారం అందడం చాలా సంతోషంగా ఉందని, తద్వారా తనపై మరింత బాధ్యత పెరిగిందన్నారు. మరిన్ని సేవా కార్యక్రమాలతో ప్రజల్లో ఉంటానంటూ ఈ సందర్భంగా తెలియజేశారు. తాను చేపట్టిన సేవా కార్యక్రమాలను గుర్తించి అవార్డు అందించిన మనం ఫౌండేషన్ అధినేత చక్రవర్తికి, కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజా సమస్యలు పరిష్కారానికి కృషి

విశాలాంధ్ర - జమ్మలమడుగు : జమ్మలమడుగు నియోజక వర్గం లోని ప్రజల సమస్యలు పరిష్కరం చడా నికి తాను కృషి చేస్తానని రాష్ట్ర బిజెపి కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు గోవర్ధన్ రెడ్డి తెలిపారు. గురువారం జమ్మలమడుగు పట్టణంలోని బిజెపి కార్యాలయం నందు కార్యకర్తలు, నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జమ్మలమడుగు నియోజకవర్గ ప్రజలు నేరుగా తన దృష్టికి సమస్యలను తీసుకొని వస్తే ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి తో చర్చించి వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ప్రజలకు నిత్యం స్థానిక పార్టీ కార్యాలయంలో అందుబాటులో ఉంటానని నాయకులకు, కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. అనంతరం పలువురు ప్రజలు తమ సమస్యలు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. వాటిని వీలైనంత త్వరగా పరిష్కరి స్తానని గోవర్ధన్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు డీకే కొండారెడ్డి, రామసుబ్బారెడ్డి, నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

కోలాట బృందంకు కలెక్టర్ అభినందనలు

విశాలాంధ్ర- కడప కలెక్టరేట్ : భారతీయ సంస్కృతిలో జానపదలు, కోలాటాలకు ఓ ప్రత్యేక స్థానం ఉందని జిల్లా కలెక్టర్ లోకేటి శివశంకర్ పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో అంతర్జాతీయ వండర్స్ బుక్ ఆఫ్ రికార్డ్ లో స్థానం దక్కిన ప్రొద్దుటూరు సావిత్రిబాయి పూలే అభ్యుదయ కోలాట బృందం ఆయనను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... ప్రతిష్టాత్మక అంతర్జాతీయ వండర్స్ బుక్ ఆఫ్ రికార్డ్ లో చోటు సాధించిన ప్రొద్దుటూరుకు చెందిన సావిత్రిబాయి పూలే అభ్యుదయ మహిళ కోలాట బృందం కు ఆయన అభినందనలు తెలిపారు. గత నెల జూలై 11వ తేదీన ప్రొద్దుటూరు కు చెందిన మల్లిక బండి ఆధ్వర్యంలో ఓం నమో వెంకటేశాయ ద్వారకా తిరుమల దేవస్థానంలో సావిత్రిబాయి పూలే అభ్యుదయ మహిళ కోలాట బృందం 222 మంది మహిళలతో దశావతారాల జానపద నృత్య కోలాటం ప్రదర్శించి ఈ విజయాన్ని సాధించారు. ఈ కార్య క్రమంలో మల్లిక బండి, పార్వతి, రమాదేవి, వెంకట సుబ్బయ్య జిల్లా కలెక్టర్ ను కలిసిన వారిలో ఉన్నారు.

క్రికెట్ టోర్నీ విజేత మిల్లుజట్టు

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల నియోజకవర్గం వేముల మండలం ఎమ్ తుమ్మలపల్లి గ్రామ పరిధిలో గురువారం నిర్వహించిన క్రికెట్ టోర్నమెంటులో మిల్లు జట్టు విజయం సాధించింది. డిపార్ట్మెంటు ఆఫ్ అటామిక్ ఎనర్జీ (డీఏఈ) 70 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ పోటీలు ఏర్పాటు చేశారు. ఈ పోటలను డాక్టర్ ఎస్కె సత్పతి, జనరల్ మైన్స్ మేనేజరు మనోజ్‌కుమార్, సెక్రటరీ గుప్తా, జనరల్ మేనేజరు ఎంఎస్ రావులు ప్రారంభించారు. మిల్లుజట్టుకు సుమన్ సర్కార్, మైన్స్‌జట్టుకు భరత్‌లు నాయకత్వం వహించారు. రసవత్తరంగా సాగిన ఈ పోటీలో మిల్లుజట్టు విజేతగా, మైన్స్‌జట్టు రన్నర్స్‌గా నిలిచాయి. విజేతలకు మనోజ్ కుమార్ చేతుల మీదుగా డీఏఈ ప్లాటినం ట్రోఫీలు అందజేశారు. స్నేహ పూర్వక మ్యాచ్ నిర్వహించే సహృదయత జట్టుకృషికి నిదర్శనం. ఈవెంట్ అద్భుత మైన విజయా న్ని సాధించింది భవిష్యత్తులో ఇలాంటి వేడుకలు మరెన్నో జరుపుకోవాలని అధికారులు కోరారు.

ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ శ్రీధర్ ఛామకూరి

విశాలాంధ్ర- రాయచోటిటౌన్: హౌసింగ్ రిలేటెడ్ అధికారులందరూ సమన్వయంతో పని చేసి ఇళ్ల నిర్మాణాలను నిర్దేశించి సమయంలోగా పూర్తిచేయాలని ల్లా కలెక్టర్ శ్రీధర్ ఛామకూరి, సంబధిత అధికారులకు సూచించారు. గురువారం కలెక్టరేట్ లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ శ్రీధర్ ఛామకూరి, హౌసింగ్ ఇళ్ల నిర్మాణాలపై ఎంపీడీవో లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ ఛామకూరి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న హౌసింగ్ ఇళ్ల నిర్మాణాలను నిర్దేశించిన సమయంలోగా పూర్తి చేయాలన్నారు. ఇందు కోసం జిల్లాలోని ప్రతి లేఅౌట్ లో మెటీరియల్ ఉండేటట్లు చూడాలన్నారు. ముఖ్యంగా ఇసుక, స్టీలు, సిమెంటు సమస్యలు లేకుండా చూడాలన్నారు. అన్నమయ్య జిల్లాలో 1123 నాన్ స్టార్టెడ్, 9748 బిబిఎల్, 19570 బి ఎల్, 854 లింటల్ లెవెల్ 6135 రూఫ్ లెవెల్, 4751 ఆర్సి లెవెల్ లో ఉన్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆర్ సి లెవెల్ లో ఉన్న 4751 ఇళ్లను వందరోజుల లోపల పూర్తి చేయాలన్నారు. ఇందుకు సంబంధించి ఎంపీడీవోలు మండల స్పెషల్ ఆఫీసర్లు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు సమన్వయంతో పనిచేసే ఇచ్చిన లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి లబ్ధిదారుల కు మెటీరియల్ సకాలంలో అందజేసి వారి నుంచి ఎటువంటి సమస్యలు రాకుండా చూడాలన్నారు. మండల స్పెషల్ ఆఫీసర్లు, ఎంపీడీవోలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, మీ పరిధిలోని లబ్ధిదారులతో సమావేశం ఏర్పాటు చేసి లబ్ధిదారులకు ఉన్న సమస్యలు గుర్తించి త్వరితగతిన ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. అధికారులు సమావేశాలు ఏర్పాటు చేసినప్పుడు ప్రజా ప్రతినిధులను ఆహ్వానించి సమావేశాలు ఏర్పాటు చేయాలన్నారు. దీంతో ఇల్లు నిర్మాణాలకు సంబంధించిన ప్రోగ్రెస్ బాగా వస్తుందన్నారు. ఇకనుంచి హౌసింగ్ రిలేటెడ్ అధికారులందరూ వందరోజుల టార్గెట్ పూర్తి చేసి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ శివయ్య, డ్వామా పిడి మద్దిలేటి, డి ఆర్ డి ఏ పిడి సత్యనారాయణ, తదితర అధికారులు పాల్గొన్నారు.

జనాభా నియంత్రణపై అవగాహన పెంచుకోవాలి: జనాభా నియంత్రణపై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలని, పేదరిక నిర్మూలనకు జనాభా నియంత్రణ కీలకమని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు. ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా, గురువారం ఉదయం రాయచోటి ప్రాంతీయ వైద్యశాల నందు, వైద్య ఆరోగ్యశాఖ, ఐసీడీఎస్ మరియు విద్యాశాఖల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అవగాహన ర్యాలీని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి జండా ఊపి ప్రారంభించారు. అనంతరం ర్యాలీలో పాల్గొన్న పాఠశాలా విద్యార్థులు, సిబ్బంది, "అధిక జనాభా దేశానికి భారం", "బిడ్డకు బిడ్డకు ఏడం తల్లి బిడ్డకు వరం", "కుటుంబ నియంత్రణ పాటిద్దాం పేదరికాన్ని దూరం చేద్దాం", "చిన్న కుటుంబం ఆనందానికి మూలం" వంటి నినాదాలతో ర్యాలీని కొనసాగించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ మహమ్మద్ ఖాన్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కొండయ్య, డిసిహెచ్ఎ డేవిడ్ సుకుమార్, రాయచోటి ప్రాంతీయ వైద్యశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నీటి విడుదలపై స్పష్టమైన ప్రకటన విడుదల చేయాలి

శ్రీశైలం కనీస నీటిమట్టం 854 అడుగులు అమలు చేయాలి: సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర

విశాలాంధ్ర-కడప రూరల్ : కృష్ణ నీటిని రాయల సీమకు విడుదల చేయడంపై నీటిపారుదల సలహా మండలి సమావేశం నిర్వహించి స్పష్టమైన ప్రకటన విడుదల చేయాలని గురువారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభమై రైతులు సాగుకు సమాయత్తమవుతున్న నేపథ్యంలో కృష్ణ నీటిలో నికరజలాలు కలిగిన కేసీ కెనాల్ ఆయకట్టుకు, తెలుగుగంగ, గాలేరు నగరి, హంద్రీనీవా ప్రాజెక్టులకు నీటిని విడుదల చేసేందుకు శ్రీశైలం కనీస నీటిమట్టం 854 అడుగులు అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. గత ఏడాది తగినంత వర్షపాతం నమోదు కాకపోవడం వల్ల రాయలసీమ ప్రాజెక్టులు ఓటికుండల్లా దర్శన ఇస్తున్నాయి అన్నారు. అరకొరగా ఉన్న నీటిని కూడా గత పాలక ప్రభుత్వాలు డైరెక్ట్ గా ఆయకట్టుకు నీరు నందించే వెసులుబాటు లేనప్పటికీ ఇసుక మేటల కోసం నీటిని నదిలో వదిలేశారన్నారు. ఎగువ రాష్ట్రాలలో కురుస్తున్న భారీ వర్షాలకు తుంగభద్ర నది ప్రవాహం, కృష్ణానది ప్రవాహం పెరుగుతున్న నేపథ్యంలో శ్రీశైలంలోకి వచ్చిన నీటిని వచ్చినట్టు దిగు వకు వదలకుండా కనీస నీటిమట్టం 854 అడుగులు అమలు చేయాలని వారు డి మాండ్ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వారంలో ఒక రోజు పోలవరం ప్రాజెక్టు పనుల పర్యవేక్షణకు కేటాయి స్తానని చెప్పారని రాయలసీమలో పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులకు సమయం కేటాయించాలని యుద్ధ ప్రాతిపది కన పూర్తికి నిధులు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. వరుసగా అతివృష్టి, అనావృష్టితో నష్టపోయిన రైతాంగానికి ఈ ఖరీఫ్ సీజన్లో అయినా నీటి విడుదలపై స్పష్టమైన ప్రకటన విడుదల చేసి, నీటి వినియోగంపై, పంట కాలువల మరమ్మత్తులు నిర్దిష్టమైన ప్రణాళికలు రూపొందించి చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్.నాగ సుబ్బారెడ్డి, ఎం.వి సుబ్బారెడ్డి కే.సి.బాదుల్లా, మునయ్య, లింగన్న పాల్గొన్నారు.

ట్యాంకర్లతో నీరు సరఫరా

విశాలాంధ్ర-యర్రగుంట్ల : పురపాలిక పరిధి వలసపల్లె రస్తాలోని శ్రీ ఏరువాక గంగమ్మ దేవాలయం ప్రాంతంలో పైపుల లీకేజీ కారణంతో కలుషిత నీరు సరఫరా అవుతున్న సంగతి తెలిసిందే. ఆ ప్రాంత ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తుండడంతో పురపాలిక అధికారులు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరాకు చర్యలు తీసుకున్నారు. ఈ ప్రక్రియ పైపులైన్ పునరుద్ధరణ పనులు పూర్తి అయ్యేంత వరకు కొనసాగనుంది. ఆ ప్రాంతం ఎన్డీఏ కూటమికి చెందిన మదూరు బాషా, పురపాలిక సిబ్బంది పైపులైన్ లీకేజీలను గుర్తించేందుకు చర్యలు తీసుకున్నారు.

14న ఇంటివద్దనే ఆదాయం అంశంపై అవగాహన

విశాలాంధ్ర-పులివెందుల: ఈ నెల 14వ తేదీన పులివెందుల పట్టణంలో ఇంటివద్దనే ఆదాయ సంపాదన అను కార్యక్రమంపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయనున్నట్లు వెల్‌నెస్ సంస్థ కో ఆర్డినేటరు వాసు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెల్ నెస్ బహుళజాతి కంపెనీలో వ్యాపార భాగస్వామిగా చేరి, నిరుద్యోగులు, చిరుద్యోగులు, యువత,రిటైర్డ్ ఉద్యోగులు, గృహిణులు తీరిక సమయాన్ని ప్రతిరోజు ఒక గంట వెచ్చించి ఇంటివద్దనే పనిచేస్తూ, వెల్ నెస్ సంస్థ ద్వారా హెల్త్ అవేర్ నెస్ కార్యక్రమాలలో పాల్గొని మంచి ఆదాయాన్ని ఆర్జించడమే గాక, ప్రజలకు ఆరోగ్య సురక్షను అందించ వచ్చున్నారు. ఎటువంటి పెట్టుబడి లేకుండా తమశ్రమనే పెట్టుబడిగా పెట్టి, ప్రజల ఆరోగ్యసంరక్షణ కోసం హెల్త్ అవేర్నెస్ కార్యక్రమాలు నిర్వహిస్తూ, వారి అనారోగ్య సమస్యలను పోగొట్టి, సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దుతూ, మంచి ఆదాయాన్ని అర్జించే సువర్ణవకాశం పులివెందుల పట్టణం ముద్దనూరు రోడ్డులోని పులా రెడ్డి ఆసుపత్రి సమీపంలో గల వికలాంగుల కమ్యూనిటీ భవనంలో ఉదయం 10 గంటలకు అవగాహన సదస్సు నిర్వహిస్తామన్నారు. సమావేశంలో వ్యాపార అంశాలు తెలియజేస్తారని, మరిన్ని వివరాలకు 9966516950 ఫోన్ నెంబర్ లో సంప్రదించాలని కోరారు. ఈసువర్ణవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తిచేశారు.